

## కంకర మిల్లులో బ్లాస్టింగ్


వెలువడిన గ్యాస్....?

కీతవారిగూడెంలో దుర్వాసనతో కొద్దిసేపు ఉక్కిరిబిక్కిరి అయిన గ్రామస్తులు

స్పందించిన ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకుని వివరాల సేకరణ

2లో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 27, జూలై 2025 | 16 పేజీలు








## అడుగుకో గుంత..

# గజానికో గొయ్యి..

### మంత్రివర్యా.. మా రోడ్లు బాగుచేయరా..

- ఆదమరిస్తే అనంత లోకాలకే
- ఏడేళ్లు గడుస్తున్నా 7 కి.మీ.లు రోడ్డు పూర్తి చేసుకోని రాయగిరి రోడ్డు
- అతుకుల బొంతలు.. గతుకుల రోడ్లు..
- నేతలు మారుతున్నా మారని రోడ్ల తలరాతలు
- బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్న ప్రయాణికులు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

ప్రభాతవార్త – భువనగిరి

నేతలు మారుతున్నా యాదాద్రి జిల్లాలోని రహదారుల తలరాతలు మారడం లేదు. ఏడేళ్లు గడుస్తున్నా యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు నుంచి రాయగిరికి వెళ్లే 7 కిలో మీటర్ల గతుకుల రోడ్డు గండాలు మాత్రం తీరడం లేదు. మోత్కూరు మున్సిపాలిటీ తుక్కాపురం స్టేజీల మధ్య నిత్యం ప్రయాణికులు రద్దీగా తిరిగే బిటి రోడ్డు అడుక్కో గుంతా.. గజానికి ఒక గొయ్యిగా మారినా పట్టించుకునే నాధుడే కరువవ్వడంతో అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రజలు సహాసం చేయాల్సిన దుస్థితి నెలకొంది. అనేక మార్లు ఇంతటి పరమచెత్తగా మారిన గుండా ప్రయాణించే ద్విచక్ర వాహణ దారులు గుంతల్లో పడి తీవ్రంగా గాయపడి తృటిలో ప్రాణాపాయాల నుంచి బయటపడిన సంఘటనలు లేకపోలేదు. ఇంతటి

2 లో..



ఇద్దరికీ షోకాజ్ నోటీసులు జారీ, విధులకు హాజరు కానీ సిబ్బందిపై

# ఆగ్రహం

### యాదగిరిగుట్ట పి.హెచ్,సి ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ హనుమంతరావు

యాదగిరిగుట్ట, జూలై 26 ప్రభాతవార్త

యాదగిరిగుట్ట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.

2వ పేజీలో..

ఉపాధ్యాయుల...

# సర్దుబాటు

- విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు
- జీవో 25 ప్రకారం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సర్దుబాటు
- ప్రక్రియ పూర్తి ఉత్తర్వులు ఇవ్వగానే వెంటనే జాయిన్ కావాలని అధికారుల ఆదేశాలు
- విద్యార్థులకు కలగనున్న ప్రయోజనం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వం అనేక చర్యలను తీసుకుంటుంది. పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా ఒకవైపు విద్యాశాఖ అధికారులు మరోవైపు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. పాఠశాలల భవిష్యత్తు విద్యార్థుల చేరికపై ఆధారపడి ఉంది. పెద్ద సంఖ్యలో విద్యార్థులు చేరితేనే ప్రభుత్వ పాఠశాలలు మనుగడ సాగిస్తాయి. లేనిపక్షంలో మూత వేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. గత ప్రభుత్వంలో విద్యార్థులు లేక పలు ప్రభుత్వ పాఠశాలలు మూత పడిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి మారుమూల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉండాలని నిర్ణయించి మూతబడిన పాఠశాలలను కూడా తెరిపించేందుకు చర్యలు చేపట్టింది. విద్యా వ్యవస్థ బలోపేతానికి వినూత్న కార్యక్రమాలను



2 లో..



2 లో..

### చౌటుప్పల్‌లో ఘోర రోడ్డు

# ప్రమాదం

### ఆంధ్రకు చెందిన ఇద్దరు డీఎస్పీలు అక్కడిక్కడే మృతి

**చౌటుప్పల్, ప్రభాతవార్త :** హైద్రాబాద్ విజయవాడ ప్రధాన జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం ఖైతాపురం గ్రామం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకొని ఆంధ్రకు చెందిన ఇద్దరు డీఎస్పీలు మృతి చెందారు. వేగంగా వెళ్తున్న లారీ.. ఏపీకి చెందిన పోలీసులు వెళ్తున్న కారును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

## అడుగుకో గుంత.. గజానికో గొయ్యి..

(మొదటి పేజీ తరువాయి..)

విషాదకరమైన దుస్థితి నెలకొన్నా ఇటువైపు కన్నెత్తి చూసే నాధుడే కరువవ్వడంతో శనివారం ఏకంగా స్థానిక బిఆర్ఎస్ నేతల ఆధ్వర్యంలో బురదపొలాన్ని తలపించే తరహా మారిన రాజన్నగూడెం సమీపంలో నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే గుండాల మండలం జామచెట్లబావి క్రాస్ రోడ్డు నుంచి వయా తుర్కలశాపురం మీదుగా బండకొత్తపల్లికి వెళ్లే రోడ్డు గుండాల మండల కేంద్రం నుంచి వయా గంగాపురం మీదుగా సూర్యాపేట-జనగాం రోడ్డు వరకు, సీతారాంపురం క్రాస్ రోడ్డు నుంచి వయా మరిపడిగ మీదుగా సూర్యాపేట-జనగాం క్రాస్ రోడ్డు, జామచెట్లబావి క్రాస్ రోడ్డు నుంచి వయా జామచెట్లబావి మీదుగా అంబాలకు వెళ్లే రోడ్డు, జామచెట్లబావి క్రాస్ రోడ్డు నుంచి రామారం వెళ్లే రోడ్డు, సీతారాంపురం క్రాస్ రోడ్డు నుంచి వయా వెల్మజాల మీదుగా అనంతారం వెళ్లే రోడ్లు అన్నీ అడుగు తీసి అడుగే వేయలేనంత అధ్వానంగా మారి నిత్యం ప్రజలు నరక యాతన అనుభవిస్తున్నా కనికరించే నాధుడే కరువయ్యారు. ఎంతో మంది నేతలు మారుతున్నా ఇక్కడి రోడ్ల తలరాతలు మాత్రం మారడం లేదని స్థానిక నేతలు ఆరోపిస్తున్నారు. ఏ కొద్ది పాటి వర్షం కురిసినా రోడ్లు అన్నీ చిత్తడిగానే మారుతున్నాయి.

జిల్లా పరిధిలోని మోటకొండూరు మండల పరిధిలో రహదారులు, ఆలేరు పట్టణ కేంద్రం నుంచి సిద్దిపేటకు వెళ్లే రోడ్డు, మోటకొండూరు నుంచి మోత్కూరుకు, రాజాపేట మండలం నమిలె రఘునాథపురం, ముల్లగూడెం, వెంకటాపురం గ్రామాలకు వెళ్లే రోడ్లు అన్నీ అడుగు తీసి అగుడు వేయలేనంత దుస్థితి నెలకొంది.

బొమ్మల రామారం మండలం తిమ్మాపురం, రామన్నపేట మండలంలోని ప్రధాన రోడ్లు అన్నీ గతుకుల రోడ్లుగా మారాయి. నిత్యం ప్రజా ప్రతినిధులు ప్రయాణించే మోత్కూరు వయా ఆత్మకూర్ మీదుగా రాయగిరి వెళ్లే 7 కిలో మీటర్ల రోడ్డు మరమ్మత్తులు చేయడానికి ఏళ్లు గడిచిపోతున్నా శాశ్వత మరమ్మత్తులకు నోచుకోకుండా పోతున్న తీరు పట్ల స్థానిక ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ప్రజానీకం పరమ చెత్తగా గతుకుల రోడ్లుగా మారిన రోడ్లపై ప్రయాణం చేస్తున్న ప్రయాణికుల గోస పట్ల రోడ్లు, భవనాల శాఖా మంత్రి చొరవ చూపి శాశ్వత పరిష్కార మార్గాలకు నిధులు మంజూరు చేస్తారని యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలు గంపెడు ఆశలతో ఎదురు చూస్తున్నారు.

## ఉపాధ్యాయుల సర్దుబాటు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. బడిబాట వంటి కార్యక్రమాలను చేపట్టి విద్యార్థుల సంఖ్య పెంపుకు కృషి చేస్తుంది. మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తూ విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచుతున్నారు. ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ చదువు పట్ల విద్యార్థులకు ఆసక్తిని పెంపొందిస్తున్నారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేస్తూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మరో అడుగు ముందుకు వేసి విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా ఉపాధ్యాయులు ఉండాలని సర్దుబాటు కార్యక్రమాన్ని ప్రభుత్వము రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ సర్దుబాటు ప్రక్రియ పూర్తయింది. ఇక ఉపాధ్యాయులకు ఉత్తర్వులు ఇవ్వడం మిగిలిపోయింది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు ఉండాలని ప్రభుత్వం, విద్యాశాఖ నిర్ణయించి ఉపాధ్యాయుల సర్దుబాటు చర్యలు చేపట్టింది. 11 మంది విద్యార్థులు ఉంటే ఒక ఉపాధ్యాయుడు, 11 నుంచి 30 మంది విద్యార్థులు ఉంటే ఆ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని విద్యాశాఖ నిర్ణయించింది. 30 నుంచి 90 మంది విద్యార్థులు ఉంటే ముగ్గురు ఉపాధ్యాయులు ఉండాలని 90 నుంచి 130 మంది విద్యార్థులు ఉంటే నలుగురు ఉపాధ్యాయులు ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు అనుగుణంగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేసింది. సూర్యాపేట జిల్లాలో మొదటి విడతగా 91 మంది ఉపాధ్యాయులను సర్దుబాటు చేశారు. ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉంది. రెండో విడతలో సూర్యాపేట జిల్లాలో మరో 40 మంది టీచర్లను సర్దుబాటు చేయనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఈ ప్రక్రియ కొనసాగింది. సూర్యాపేట జిల్లాలో 950 ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాల లు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 3790 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఎక్కువ శాతం పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు నష్టపోతున్నారు. విద్యలో వెనకబడి పోతు న్నారు. ఈ క్రమంలోనే ఉపాధ్యాయుల సర్దు బాటు ప్రక్రియ ప్రారంభించి పూర్తి చేశారు. కరోనా అనంతరం విద్యార్థుల్లో కనీస సామ ర్థ్యాలు లేకుండా పోయాయి. చదవడం, రాయ డంలో వెనకబడ్డారు. దీంతో సామర్థ్యాల పెం పుపై అధికారులు దృష్టి సారించి చర్యలు చేపట్టారు. వివిధ రకాల పరీక్షలను నిర్వహించడంతో విద్యార్థుల్లో సామర్థ్యాలు పెరిగాయి. కొందరు ఉపాధ్యాయులను ఒకే మండలంలో సర్దుబాటు చేయగా మరి కొంత మంది ఉపాధ్యాయులను పక్క మండలాలకు కూడా జీవో నెంబర్ 25 ప్రకారం సర్దుబాటు చేశారు. ప్రభుత్వము జారీ చేసిన యువ ప్రకారము నియమ నిబంధనలను పాటిస్తూ ఉపాధ్యాయ సర్దుబాటు ప్రక్రియ పూర్తి చేసినట్లు విద్యాశాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఉత్తర్వులు ఇవ్వగానే వెంటనే ఆయా పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయులు జాయిన్ కావాలని జిల్లా విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. కొందరు ఉపాధ్యాయులు పోస్టింగ్ ఇచ్చిన చోటికి వెళ్లకుండా పైరవీలు చేస్తుండగా అధికారులు మాత్రం అంగీకరించడం లేదు. కేటాయించిన పాఠశాలలకు వెళ్లాల్సిందేనని కలెక్టర్ల ఆదేశాలను అమలు చేసి తీరాల్సిందేనని విద్యాశాఖ అధికారులు అంటున్నారు. ఉన్నత పాఠశాలలకు ఎస్ జి టి లను సర్దుబాటు చేయటాన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు వ్యతిరేకిస్తున్నారు. సెకండరీ గ్రేడ్ టీచర్లకు ఉన్నత పాఠశాల విద్యార్థులకు చేసే బోధనలో అంతగా పట్టు ఉండదని ఈ క్రమంలో విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉన్నందున ఉన్నత పాఠశాలకు సెకండరీ గ్రేడ్ టీచర్లను సర్దుబాటు చేయడానికి ఉపాధ్యాయ సంఘాల నాయకులు వ్యతిరేకిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో మొదటి విడతగా 91 మంది ఉపాధ్యాయులను వివిధ పాఠశాలలకు సర్దు బాటు చేశారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు ఉన్నాయి. తుంగతుర్తి మండలం లో తొమ్మిది మంది ఉపాధ్యాయులను, తిరుమలగిరి మండలంలో ముగ్గురు, సూర్యాపేట మండలం లో 12 మంది, పెన్ పహాడ్ మండలంలో ముగ్గు రు, పాలకవీడు మండలంలో ఇద్దరు, నూతనకల్ మండలంలో ఒక్కరు, నేరేడుచర్ల, నాగారం, మేళ్లచెరువు మండలాలలో ఒక్కొక్కరు, నడి గూడెం మండలంలో అయిదుగురు, మోతే మండలం లో ఇద్దరు, మఠంపల్లి మండలంలో ఆరుగురు, మద్దిరాల మండలంలో నలుగురు, కోదాడ మండలంలో 8 మంది, జాజిరెడ్డిగూడెం లో నలుగురు, హుజూర్నగర్ లో నలుగురు, గరిడేపల్లి మండలంలో ఏడుగురు, చివ్వెంల మండలంలో నలుగురు, చింతలపాలెంలో ఇద్దరూ, చిలుకూరు మండలంలో ముగ్గురు, ఆత్మకూర్ ఎస్ మండలంలో ఆరుగురు, అనంతగిరి మండలంలో ముగ్గురు ఉపాధ్యా యులను సర్దుబాటు చేశారు. అదేవిధంగా నల్ల గొండ జిల్లాలోని 33 మండలాల్లో, యాదాద్రి భువనగిరి జిల్లాలోని 17 మండలాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేశారు. దీంతో విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది. విద్యలో నష్టపోకుండా సరిపడా ఉపాధ్యాయులు ఉండటంతో ఇబ్బందులు తొలగనున్నాయి. సర్దుబాటు చేసిన ఉపాధ్యాయులకు ఉత్తర్వులు ఇచ్చే పనిలో విద్యాశాఖ అధికారులు ఉన్నారు.

## స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపకుండా నాటకాలు ఆడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**జూలకంటి రంగారెడ్డి**




నల్లగొండ ప్రభాతవార్త జూలై 26 : స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపకుండా రిజర్వేషన్ల పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ కాలం గడుపుతున్నారని ..సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. శనివారం నాడు నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్లో జరిగిన జిల్లా కార్యదర్శివర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 42 శాతం బిసి రిజర్వేషన్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేస్తామని రాష్ట్ర శాసనసభ, మంత్రి వర్గం ఆమోదించి గవర్నర్కు పంపారని గుర్తు చేశారు. బిల్లుపై గవర్నర్ సంతకం తర్వాత కేంద్రప్రభుత్వానికి పంపినా చట్టం చేయకుండా కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేయడం దుర్మార్గం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు గడువు పూర్తయి రెండేండ్లు కావస్తున్నా కాలయాపన చేయడం మంచి పద్దతి కాదన్నారు. 42శాతం బిసి రిజర్వేషన్పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశం జరిపి కేంద్ర ప్రభుత్వం దగ్గరకు ప్రతినిధుల బృందాన్ని తీసుకెళ్లి రిప్రెజెంటేషన్ చేయాలని కోరారు. సకాలంలో ఎన్నికలు జరగకపోవడం వల్ల స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం చెల్లించాల్సిన గ్రాంట్ చెల్లించకపోవడం వలన సమస్యలు పేరుకపోయాయని అన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో గ్రామాలు మరియు మురికి కూపాలుగా మారాయని, ప్రజలు అంటువ్యాధుల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే స్థానిక సంస్థలు పారిశుధ్యానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని కోరారు. సోమవారం జరిగే రాష్ట్ర క్యాబినెట్లో ఎన్నికలు ఎప్పటిలోగా నిర్వహిస్తారో చర్చించి స్పష్టమైన ప్రకటన చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్రెడ్డి, నారి అయిలయ్య, డి.మల్లేషం, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, కందాల ప్రమీళ, సయ్యద్ హాశం, పాలడుగు ప్రభావతి, చిన్నపాక లక్ష్మీనారాయణ, వి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## చౌటుప్పల్లో ఘోర రోడ్డు ప్రమాదం..

(మొదటి పేజీ తరువాయి..)

దీంతో కారులో ప్రయాణిస్తున్న డీఎస్పీ చక్రధరరావు, శాంతారావు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. అడిషనల్ ఎస్పీ ప్రసాద్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. కారు డ్రైవర్ నర్సింగరావు పరిస్థితి విషమంగా ఉండటంతో చికిత్స నిమిత్తం హుటాహుటిన స్థానిక ఆసుపత్రికి తరలించారు. కాగా ఏపీకి చెందిన పోలీసు అధికారులు విజయవాడ నుండి హైదరాబాద్ వస్తుండగా మార్గమధ్యంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సంఘటన విషయం తెలుసుకున్న ఏసీపీ పట్లోళ్ల మధుసూదన్ రెడ్డి సంఘటన స్థలికి చేరుకుని ప్రమాద విషయాన్ని సమీక్షించారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు మృతదేహాలను చౌటుప్పల్ ఆస్పత్రికి తరలించారు ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఇద్దరికీ షోకాజ్ నోటీసులు జారీ, విధులకు హాజరు కానీ సిబ్బందిపై ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి..)



పరిస్థితులపై ఆగ్రహం చెంది అసహనం వ్యక్తం చేశారు. సీనియర్ అసిస్టెంట్ రాజా వంశీ దీపక్ కి, ల్యాబ్ టెక్నీషియన్ సుగుణ రాజు లకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. హాజర్ రిజిస్టర్ ను పరిశీలించి విధులకు హాజరు కాని సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది రిజిస్టర్ ని పరిశీలించిన కలెక్టర్ సిబ్బంది పూర్తిగా విధ్యులకు హాజరవుతున్నారా లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఓపి సంఖ్య గూర్చి అడిగారు. ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందబాటులో ఉంచుకోవాలని చెప్పారు. వానాకాలం సీజన్ సందర్భంగా డాక్టర్ లు అందరు అందుబాటులో ఉండాలని చెప్పారు.

## యాదగిరిగుట్ట దేవస్థానం, పాతగుట్టలో ఆగస్టు 4 నుంచి పవిత్రోత్సవాలు

యాదగిరిగుట్ట, జూలై 26 ప్రభాతవార్త

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం, అనుబంధ ఆలయమైన పాత గుట్ట లలో వచ్చే నెల ఆగస్టు 4వ తేదీ నుండి మూడు రోజులపాటు పవిత్రోత్స వాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వెంకట్రావు ప్రకటనలో తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమం సందర్భంగా ఆగస్టు 5, 6వ, తేదీలలో భక్తులచే నిర్వహించే శ్రీ స్వామివారి నిత్య కళ్యాణోత్స వము, బ్రహ్మోత్స వాలు, సువర్ణ పుష్పార్చన, శ్రీ సుదర్శన నారసింహ హోమం రద్దు చేస్తున్నట్లు ఆగస్టు 7వ,తేదీ నుండి యధావిధిగా కొనసాగుతాయని ప్రకటనలో వివరించారు భక్తులు ఇట్టి విషయాన్ని గమనించాలని ఆయన తెలిపారు.

## కంకర మిల్లులో బ్లాస్టింగ్

గరిడేపల్లి, జూలై 26, ప్రభాతవార్త

గరిడేపల్లి మండలం కీతవారిగూడెంలో శనివారం రాత్రి 7.30 గంటల సమయంలో ఒక రకమైన దుర్వాసన వ్యాపించడంతో కొద్దిసేపు గ్రామస్తులంతా ఉక్కిరి బిక్కిరికి గురైనట్లు తెలిపారు. అంతకుముందు కంకర మిల్లుల సమీపంలో పెద్ద ఎత్తున శబ్దాలు వచ్చాయని, సమీపంలోని కంకర మిల్లులో బ్లాస్టింగ్లు చేశారని గ్రామస్తులు ఆరోపించారు. ఆ భారీ శబ్దాలతో గ్రామంలోని అందరి ఇళ్లల్లో సామాగ్రి కింద పడిందని కొద్దిసేపు భయాందోళనలకు గురికావాల్సి వచ్చిందని గ్రామస్తులు తెలిపారు. అనంతరం కొద్దిసేపటికి గ్యాస్ లీక్ అయినప్పుడు వచ్చిన వాసన లాంటిది కొద్ది క్షణాల్లోనే గ్రామం అంతా పాకిందని ఆ సమయంలో వృద్ధులు చిన్నారులు కొద్దిసేపు ఊపిరి పీల్చుకోవటం కష్టమైందని గ్రామస్తులు తెలిపారు. అంతేకాకుండా కళ్ళు మంటలు వచ్చాయని ఒక రకమైన పగల లాంటిది వ్యాపించిందని గ్రామస్తులు తెలిపారు. అరగంట సమయం తర్వాత దుర్వాసన కొంత తగ్గిందని తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ స్పందించి కీతావారిగూడెం గ్రామానికి చేరుకుని గ్రామస్తులతో మాట్లాడి వివరాలు సేకరించారు.

# అంతర్ రాష్ట్ర బైకుల దొంగ అరెస్టు..

## . నాలుగు బైకులు స్వాధీనం

*ఆలేరు, జూలై 26 ప్రభాతవార్త*

హైదరాబాదు వరంగల్ జాతీయ రహదారిపై ఆలేరు శివారులో శనివారం బైకుల దొంగ పోలీసులకు పట్టుబడ్డాడు. నాలుగు బైకులను స్వాధీనం చేసుకుని నిందితుడిని రిమాండ్ కు పంపారు. ఆలేరు ఎస్ హెచ్ ఓ ఎం. కొండలరావు తెలిపిన వివరాల ప్రకారం ములుగు జిల్లా నారాయణపురంకు చెందిన కంప విజయ్ బుల్లెట్ పై, జనగామ జిల్లాకు చెందిన మరో మైనర్ బాలుడు ఆక్టివా వాహనంపై జనగామ నుంచి హైదరాబాదు వెళ్తున్న క్రమంలో శనివారం ఉదయం ఆలేరు సమీపంలో జాతీయరహదారిపై పోలీసులు తనిఖీచేశారు. రెండు వాహనాలకు నెంబరు ప్లేట్లు లేక పోవడంతో ఆర్సి పత్రాలను అడగడంతో దొంగతనం చేసిన వాహనాలని చెప్పడంతో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారించగా జనగామ సమీపంలో



చెట్ల పొదల్లో దాచిన మరో రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీన పర్చుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపారు. నిందితుడి నేర చరిత్ర విజయ్ చిన్నతనంలోనే తల్లి మృతి చెందింది. తండ్రి మరొక మహిళను పెళ్లిచేసుకున్నారు. విజయ్ వరంగల్ లో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో పనిచేసేవాడు. ఈక్రమంలో దురలవాట్లకు లోనై డబ్బులు సులువుగా సంపాదించేందుకు దొంగగా మారాడు. 2019లో వరంగల్ లోని ఒక దేవాలయంలో జరిగిన దొంగతనం కేసులో అరెస్ట్ అయి జైలుశిక్ష అనుభవించాడు. జైలునుంచి విడుదలయ్యాక



రెండు సంవత్సరాలలోనే వరంగల్, హనుమకొండ జిల్లాల్లో 50కి పైగా బైకులు దొంగిలించాడు. మరోమారు జైలు జీవితం గడిపి గత నెల జూలై 17వ తేదీన జైలు నుంచి విడుదలయ్యాడు. విడుదలైన వక్షం రోజుల్లోనే ఆలేరు జనగామ భువనగిరి లో నాలుగు బైకులు ఎత్తుకెళ్లాడు. నిందితుడు విజయ్ తో పాటు పట్టుబడిన మరో జువైనల్ వారి తల్లితండ్రుల సమక్షంలో పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. నిందితుడి పట్టివేతలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ ఐ ఎన్. వినయ్ కుమార్కా నిస్టేబుల్ ఎం. మహేష్ సి. హెచ్. చంద్రశేఖర్, యాదాద్రి జోన్ డిసిపి అభినందించారు. ఏ ఎస్ ఐ ఆంజనేయులు, కిరణ్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నకిరేకల్ లో జోరుగా సాగుతున్న నిషేధితగుట్కా వ్యాపారం...

## ..!! చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు....

*..!! ప్రభాతవార్త నకిరేకల్ జూలై 26*

నకిరేకల్ పట్టణంలో రోజు రోజుకు పెరుగుతున్న నిషేధిత గుట్కా అక్రమదారులు విచ్చలవిడిగా అమ్ముతున్నారు నకిరేకల్ కు చెందిన ఒక వ్యాపారస్తుడు నకిరేకల్ నుండి కేతేపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో అషాపులకు సప్లై చేస్తున్నాడు, నిత్యం బైకు పైన కిరాణా షాప్ లకిహోటల్,పాన్ షాప్ డబ్బా వాళ్లకి హోల్సేల్ రిటైల్ గా ఎక్కువ ధరలకు అమ్ముతున్నాడు, బైక్ పై అమ్మేవారిని వార్త రిపోర్టర్ ప్రశ్నించగా మాకు అన్ని లైసెన్స్ లు ఉన్నాయని విక్రయించడానికి పర్మిషన్ ఉన్నదనిచెబుతున్నాడు మీరేం చేసుకుంటారో చేసుకోండి అని వాదిస్తున్నాడు,విద్యార్థులు యువకులు అంబర్, జోడబాయల్,పాన్ పరాగ్,



పాన్ మసాలా, పొగాకు తంబాకు వంటి వాటిని తినటం వల్ల నోటి క్యాన్సర్, కాలేయానికి గుండెకు సంబంధించిన వ్యాధులు, దగ్గు,దమ్ము,ఉబ్బసం,వ్యాధులుఎక్కువగావచ్చేఅవ కాశాలు ఎక్కువగాఉన్నాయని డాక్టర్లు చెప్తున్నారు, పాన్ షాప్ డబ్బావాళ్లు సిగరెట్లలో గంజాయి పెట్టి సిగరెట్టు రహస్య,కోడ్తోఅమ్ముతున్నారని,ఆనోట ఇ నోట వినిపిస్తున్నాయి, ఇలాంటి నిషేధిత గుట్కాలు తిని ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని యువత పెడదారి పడుతూ



తీవ్రంగా నష్టపోతున్నారని అధికారులు మాత్రం చూసి చూడనట్టుగా నిషేధిత గుట్కా వ్యాపారుల దగ్గరచేతులు తడుపుకొని వెళ్లి పోతున్నారని ప్రజలు చెబుతున్నారు, మాదకద్రవ్యాలు అమ్మే వారిపై వ్యాపారస్తులకు అండగా ఉంటున్న అధికారులపై తగు చర్యలు తీసుని, గుట్కా వ్యాపారాన్ని నిషేధించాలని వ్యాపారస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# నేరడ ప్రాథమిక పాఠశాలలో ఎల్లో కలర్ డే వేడుకలు!!

**నో బ్యాగ్ డే సందర్భంగా వినూత్న కార్యక్రమం!!**

**విద్యార్థులకు టై, బెల్టులు.. పాఠశాలకు ఎల్ఈడీ టీవీ అందజేత**

*చిట్యాల రూరల్, జూలై 26, ప్రభాతవార్త*

:చిట్యాల మండలం నేరడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నాలుగో శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వల్లం నాగరాజు ఆధ్వర్యంలో ఎల్లో కలర్ డే (పసుపు రంగు దినోత్సవం) ను విద్యార్థులు ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు పసుపు రంగు దుస్తులు ధరించి, పసుపు రంగుతో సంబంధమున్న వస్తువులు, ఆకృతులు, ఆహార పదార్థాలు ప్రదర్శించి సందడి చేశారు. చిన్నారులు సృజనాత్మకతను చూపిస్తూ పసుపు రంగుకు ప్రతీకలుగా వివిధ కళా ప్రదర్శనలు



చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి పానుగోత్ సైదానాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పసుపు రంగు ఆరోగ్యానికి, శుభానికి, శక్తికి ప్రతీక అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను, విశ్లేషణాత్మక ఆలోచనలు, చైతన్యాన్ని, కళాత్మకతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి అని పేర్కొన్నారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న ఏఐ తరగతులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారిలో అవగాహన స్థాయిని తెలుసుకున్నారు. ఆధునిక విద్యా



విధానాలు గ్రామీణ ప్రాంత చిన్నారులకు గొప్ప అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. అనంతరం గ్రామానికి చెందిన జనపాల హనుమంతు జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు జనపాల గోపాల్ విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ చేశారు. అదే విధంగా పాఠశాల ఉపాధ్యాయుడు రంగా రామలింగయ్య 32 అంగుళాల ఎల్ఈడి టీవీని పాఠశాలకు బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. హేమలత, రంగా రామలింగయ్య, పోచం లింగస్వామి, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా సామాగ్రి అందజేత

*కొత్తగూడెం, జూలై 26 - ప్రభాతవార్త:*

డీఎంఎఫ్ (టీ) నిధులు రూ.50 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన క్రీడా పరికరాలను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి అందించారు. శనివారం ఐడీవోసీ కలెక్టరేట్‌లో క్రీడాకారులకు, కోచ్‌లకు, స్పోర్ట్స్ అసోసియేషన్, పీడీలకు స్పోర్ట్స్ మెటీరియల్‌ను అందించారు. క్రీడాకారులు మంచి ప్రతిభ కనపర్చాలని, చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి జిల్లాకు, రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ, మాలోత్ రాందాస్ నాయక్, కలెక్టర్ జితేష్ వి పాటిల్, అడిషనల్ కలెక్టర్ విద్యాచందన, వివిధ క్రీడా సంఘాలు, క్రీడాకారులు, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నరేష్, పీడీలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం

*మునగాల జూలై 26 ప్రభాతవార్త*



గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మండల పరిధిలోని కోదండరాంపురం గ్రామంలో శనివారం గ్రామానికి గ్రామానికి చెందిన దార్ల .లాలయ్య నివాసంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి అగ్ని ప్రమాదం సంభవించి మంటలు చెలరేగటంతో గృహపకారాలు కాలిపోయాయి. వివరాల్లోకెళ్తే ఇంట్లోని టీవీ, ఫ్యాను , బియ్యం బస్తా గృహపకరాలు, కట్టుబట్టలు,10,000 రూపాయల నగదు మంటల్లో కాలి బూడిద అయినట్లు స్థానికులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన లాలయ్య నివాసంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాద సంఘటన తీవ్ర నష్టాన్ని జరిగినట్లు స్థానికులు తెలిపారు.అదృష్టవశాత్తు ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది, పేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు

## కంకర మిల్లులో బ్లాస్టింగ్..... వెలువడిన గ్యాస్ ....?

**కీతవారిగూడెంలో దుర్వాసనతో కొద్దిసేపు ఉక్కిరిబిక్కిరి అయిన గ్రామస్తులు**

**స్పందించిన ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకుని వివరాల సేకరణ**

*గరిడేపల్లి, జూలై 26, ప్రభాతవార్త*



:గరిడేపల్లి మండలం కీతవారిగూడెంలో శనివారం రాత్రి 7 గంటల సమయంలో ఒక రకమైన దుర్వాసన వ్యాపించడంతో కొద్దిసేపు గ్రామస్తులంతా ఉక్కిరి బిక్కిరికి గురైనట్లు తెలిపారు. అంతకుముందు కంకర మిల్లుల సమీపంలో పెద్ద ఎత్తున శబ్దాలు వచ్చాయని, సమీపంలోని కంకర మిల్లుల్లో బ్లాస్టింగ్లు చేశారని గ్రామస్తులు ఆరోపించారు. ఆ భారీ శబ్దాలతో గ్రామంలోని అందరి ఇళ్లల్లో సామాగ్రి కింద పడిందని కొద్దిసేపు భయాందోళనలకు గురికావాల్సి వచ్చిందని గ్రామస్తులు తెలిపారు. అనంతరం కొద్దిసేపటికి గ్యాస్ లీక్ అయినప్పుడు వచ్చిన వాసన లాంటిది కొద్ది క్షణాల్లోనే గ్రామం అంతా పాకిందని ఆ సమయంలో వృద్ధులు చిన్నారులు కొద్దిసేపు ఊపిరి పీల్చుకోవటం కష్టమైందని గ్రామస్తులు తెలిపారు. అంతేకాకుండా కళ్ళు మంటలు వచ్చాయని ఒక రకమైన పగల లాంటిది వ్యాపించిందని గ్రామస్తులు తెలిపారు. అరగంట సమయం తర్వాత దుర్వాసన కొంత తగ్గిందని తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ స్పందించి కీతవారిగూడెం గ్రామానికి చేరుకుని గ్రామస్తులతో మాట్లాడి వివరాలు సేకరించారు.

## రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

*భువనగిరి రూరల్ జూలై 26 ప్రభాతవార్త*



:రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన భువనగిరి రైల్వే పరిధిలో శనివారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాలిలా భువనగిరి పట్టణ పరిధిలోని 233/2426 సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు రైలు ప్రయాణం చేస్తూ ప్రమాదవశాత్తు జారి పడి మరణించి ఉంటాడని నిర్ధారించారు. సుమారు 50 సం"ల వ్యక్తి చామన ఛాయ రంగు కలిగి నీలం కలర్ చొక్కా ధరించి ఉన్నట్లు తెలిపారు. అట్టి శవమును భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రి మార్చరీ గదిలో భద్రపరిచారు.ఆచూకీ తెలిసినవారు భువనగిరి రైల్వే పోలీస్ ఇంచార్జ్ కృష్ణారావు (9848222169)కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ




*అనంతగిరి జూలై 26 ప్రభాత వార్త:*

అర్హులైన పేదలందరికీ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని ఆర్డీవో సూర్యనారాయణ తెలిపారు.శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలో అన్ని గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడారు.మండలంలో అర్హులైన 656 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని వెల్లడించారు.అలాగే ఇప్పటికే ఉన్న కార్డుల్లో మొత్తం 522 మందిని అదనంగా చేర్చామని వెల్లడించారు.మండలంలో మొత్తం 21 వేల రేషన్ కార్డుల లబ్ధిదారులకు బియ్యం పంపిణీ అవుతున్నాయని తెలిపారు.రేషన్ కార్డు చాలా కీలకమైన డాక్యుమెంట్ అని,ఆధార్ కార్డు,కరెంట్ కనెక్షన్,ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగపడుతుందని తెలిపారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలు,గుర్తింపు కోసం కూడా ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.ప్రతి లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు.నూతన రేషన్ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు,ఫించన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని ఆర్డీవో స్పష్టం చేశారు.రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఇంకా కార్డు రాని వారు ఉంటే సమీపంలోని మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ హిమబిందు, డిప్యూటీ తహాశీల్దార్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్,ఆర్ ఐ వెంకట నగేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు బుర్ర పుల్లారెడ్డి,కొండపల్లి వాసు,మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు,జడ్పీటీసీ కొనతం ఉమా శ్రీనివాస్ రెడ్డి,ఈదుల కృష్ణయ్య,బాబు నాయక్,కృష్ణా నాయక్,వైస్ ఎంపీపీ రామ,వేనేపల్లి వెంకటేశ్వరరావు,నాగేందర్ రెడ్డి,కలకోవ వెంకటేశ్వర్లు,జొన్నలగడ్డ కోటేశ్వరరావు,బద్దం కృష్ణారెడ్డి,బుర్ర నర్సి రెడ్డి,గుర్రాల వెంకట్ రెడ్డి,హమనుతుల వెంకటయ్య,జ్ఞనేదార్ రెడ్డి,దస్తగిరి,అనిల్ రెడ్డి,నాగుల మీరా,కిరణ్ రెడ్డి,వేణు నాయక్,బి.సత్యనారాయణ,కే.వేణు,రెవిన్యూ సిబ్బంది,వివిధ గ్రామాల రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణకు ఉద్యమించాలి




*నడిగూడెం, జూలై 26, ప్రభాతవార్త:*

దేశంలో గడిచిన 11 సంవత్సరాల కాలంలో బిజెపి మతోన్మాద శక్తులు దేశంలో మతత్వ రాజకీయాలు రెచ్చగొట్టి ప్రజల మధ్య చీలికలు తెస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్షి ్మ విమర్శించారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలో జరిగిన మండల స్థాయి పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతుల ఆమె ముఖ్య అతిథిగా హాజరై క్లాసులను ప్రారంభించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ లౌకిక రాజ్యాంగాన్ని మార్చి సనాతన ధర్మం పేరుతో మనువాద రాజ్యాంగాన్ని అమలుకు పూనుకుంటున్నారని ఆమె విమర్శించారు. కేంద్రంలో మోడీ అధికారులకు వచ్చిన నాటి నుండి అనేకమంది లౌకిక మేధావులను అభ్యుదయ వాదులను హత్య చేస్తున్నారని ప్రశ్నించే గొంతు నొక్కుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దేశ పరిరక్షణ కోసం వామపక్ష లౌకిక శక్తులన్నీ ఐక్యం కావాలని వారు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తన ఎన్నికల వాగ్దానాలో ప్రకటించిన పథకాలుఅమలు నేటికీ అమలుకు నోచుకోవటం లేదని ఆమె విమర్శించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చే రెండు మాసాలలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా మల్లు లక్షి ్మ ఆధ్వర్యంలో సిరిపురం గోపాలపురం గ్రామాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల నుండి 30 కుటుంబాలు సిపిఎం పార్టీలో చేరారు. శిక్షణా తరగతుల్లో ప్రిన్సిపాల్ గా మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ వివరించగా సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు వివిధ అంశాలపై క్లాసులు బోధించడం జరిగింది . కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఏనుగుల వీరాంజనేయులు, బెల్లం కొండ హనుమయ్య, కాసాని కిషోర్, మల్లెల ఎంకన్న, బీరవెల్లి సుధాకర్ రెడ్డి, కన్నెబోయిన సైదులు, పసుపులేటి నాగమణి, మల్లెల స్వాతి, ఎస్కె సైదా హుస్సేన్, పి హనీఫ్, సంపత్ పిచ్చయ్య, ఎస్కె మస్తాన్, కేశగాని భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుడికి ఆర్థిక సహాయం



*నడిగూడెం, జూలై 26, ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన హాఫీజ్ 198384 సంవత్సరంలో స్థానిక శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేశాడు. హాఫీజ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండడంతో బాల్య స్నేహితులంతా కలసి 74 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేసి స్నేహభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు డాక్టర్ సందీప్, డాక్టర్ జంపాల శ్రీనివాస్, శ్రీనివాసచారి, మోలానా, బిక్షమాచారి, హరి శంకర్, గులాం, మాధవాచారి తదితరులు పాల్గొన్నారు.

## నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతల నిర్మాణం



*నడిగూడెం, జూలై 26, ప్రభాతవార్త:*

వర్షపు నీరు వృధా కాకుండా ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంటలను నిర్మించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని నడిగూడెం మండల ప్రత్యేక అధికారి, డీఎఫ్ఓ సతీష్ కుమార్ కోరారు. శనివారం నడిగూడెం ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలను జిల్లా పిడి అప్పారావు తో కలసి పరిశీలించారు. ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భ నీటిమట్టం పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంత నిర్మించుకునేలా ప్రజలను అధికారులు చైతన్య పరచాలని అన్నారు.కార్యక్రమంలో సూపరిండెంట్ ఇమామ్, ఎంపీఓ విజయ్ కుమారి,ఏపీవో రవీందర్, ఈసీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, టీఏ సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.




## జలకళను సంతరించుకున్న చెరువులు



*నడిగూడెం, జూలై 26, ప్రభాతవార్త:*

రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు జలకళలను సంతరించుకున్నాయి. వర్షాలకు వరద నీరు చెరువులకు చేరింది. నడిగూడెం, బృందావనపురం, వేణుగోపాలపురం, సిరిపురం, రామాపురం, రత్నవరం, శ్రీరంగాపురం తదితర గ్రామాల చెరువులు జలకళతో ఉట్టిపడుతున్నాయి. చెరువుల కింద వ్యవసాయ పనులు ముమ్మరం కానున్నాయి. చెరువుల్లో సమృద్ధిగా నీరు లేకపోవడంతో రైతులు బోర్లు, బావులను నిర్మించుకొని వానాకాలం వరి సాగుకు శ్రీకారం చుట్టారు. చెరువుల కింద కూడా వందల ఎకరాలు సాగు చేస్తున్నారు. మరో రెండు మాసాలు వర్షాకాలము ఉండడంతో మరిన్ని వర్షాలు కురిసి సమృద్ధిగా చెరువుల్లో నీరు చేరే అవకాశం ఉంది. దీంతో చెరువుల కింద రెండు పంటలు సాగు చేసుకోవడంతో పాటు తాగునీటి సమస్య కూడా తీరుతుంది. వర్షాలతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో జనం ఉపశమనం పొందారు.

## సత్యనారాయణ దశదినకర్మలో కాంగ్రెస్ పార్టీ నాయకులు



*చిలుకూరు జులై 26 ప్రభాతవార్త*

చ్తిలుకూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంకెన సత్యనారాయణ దశ దిన కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. శ్రద్ధాంజలి ఘటించిన వారిలో టిపిసిసి చింతకుంట్ల లక్షి ్మ నారాయణ రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు చిలుకూరు మాజీ జెడ్పిటిసి బొలిశెట్టి నాగేంద్రబాబు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవెల్లి పుల్లారావు మాజీ కౌన్సిలర్ గంధం యాదగిరి మండల ప్రధాన కార్యదర్శి హనుమంతరావు శాఖ అధ్యక్షులు ఎస్. కె సొందుమియా విజయ్ శేఖర్ కొండ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు కోతకు గురైన రోడ్డు

*నడిగూడెం, జూలై 26, ప్రభాతవార్త:*



వర్షాలకు మండల కేంద్రమైన నడిగూడెం నుండి చాకిరాల గ్రామానికి వెళ్లే రహదారి కోతకు గురైంది. రోడ్డు కోతకు గురైన పక్కనే విద్యుత్ స్తంభం ఉంది. ప్రమాదకరంగా తయారైంది. నిత్యము ఈ రహదారి గుండా ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రత్నవరం, రామాపురం, చాకిరాల, సిరిపురం, తెల్లబెల్లి, శ్రీరంగాపురం తదితర గ్రామాలకు వాహనాలు వెళ్తుంటాయి. రద్దీగా ఉండే రహదారి వర్షాలకు కోతకు గురి కావడంతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళల్లో ఏమాత్రం అప్రమత్తంగా ఉన్న ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. సింగిల్ రహదారికి తోడు రోడ్డు ప్రమాదకరంగా తయారు కావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు జరిపించాలని కోరుతున్నారు.

# విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత స్థానానికి ఎదగాలి

*భువనగిరి రూరల్ జూలై 26 ప్రభాతవార్త*

: విద్యార్థి దశ నుండే సేవా భావాలు కలిగి ఉండాలని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ అన్నారు. పడమటి శ్యాంసుందర్ రెడ్డి (యుఎస్ఎ) పుట్టినరోజు సందర్భంగా శనివారం రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి, జనని ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ మహిళ కళాశాల విద్యార్థులకు నోట్ బుక్స్, బిపి చెకప్ మిషన్ ను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ మాట్లాడుతూ.. యువత ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని క్రమశిక్షణతో చదివి తమ తల్లిదండ్రులు, గురువులు గర్వపడేలా ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఫేస్ బుక్, యుట్యూబ్ లకు బానిసలుగా మారి జీవిత లక్ష్యాలను కోల్పోకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు పి నాగేశ్వరరావు, జనని ఫౌండేషన్ అధ్యక్షులు పడమటి జగన్మోహన్ రెడ్డి, తవిటి వెంకటనారాయణ, దేవేంద్ర చారి, కోశాధికారి శెట్టి బాల యాదవ్,



మంచి కంటి వెంకటేశం, బండారు శ్రీనివాసరావు, కరిపే నర్సింగరావు, కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి, జిట్టి భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్ వనజ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*బొమ్మలరామారం జులై 26 ప్రభాతవార్త*

:మండలంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని బొమ్మలరామారం తహసీల్దార్ పి. శ్రీనివాస్ రావు అన్నారు శనివారం విలేకరులతో మాట్లాడుతూ రైతులు, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగారైతులు తమ పొలాల్లో ఉన్న బోర్ మోటార్ల వద్ద, ట్రాన్స్ఫార్మర్ల దగ్గర చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. వర్షం నీరు నిలిచి ఉన్న చోట విద్యుత్ వైర్లు తెగిపడితే ప్రాణాపాయం ఉంటుందని హెచ్చరించారు. చిన్నపిల్లల విషయంలో వారి తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలనివర్షాలకు రోడ్లపై మరియు లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచి ఉంటుందని, అలాంటి ప్రదేశాలలో చిన్నపిల్లలు ఆడుకోకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. తెగిపడిన విద్యుత్ వైర్లు లేదా విద్యుత్ లీకేజీల కారణంగా షాక్ తగిలే ప్రమాదం జరుగుతుందని, తలి దండ్రులు వారి పిల్లల్ని పిల్లలను సురక్షి తంగా ఉంచాలని అత్యవసర పరిస్థితి ఏర్పడితే వెంటనే స్థానిక అధికారులకు పోలీస్ సిబ్బందికి వెంటనే సంప్రదించాలని కోరారు...




# తెలంగాణలో జూడో క్రీడాభివద్ధికి కృషి

*బీబీనగర్, జూలై 26 ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమాన్ని వెంకిర్యాల సాయి మోహిత్ మెమోరియల్ హై స్కూల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జూడో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కైలాష్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ లో క్రీడా రంగం దిన దిన అభివృద్ధి చెందుతున్నదని, అందులో భాగంగానే తెలంగాణ వ్యాప్తంగా గ్రామ, గ్రామాన జూడో క్రీడకు విశేష ఆదరణ తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. తెలంగాణలో జూడో క్రీడాకారులకు కొదువ లేదని జూడో క్రీడాకారులకు భవిష్యత్ అందించాలనే కోరిక తపనతో తెలంగాణ జూడో సంఘం పనిచేస్తుందిఅని, తెలంగాణ నుండి జూడో క్రీడాకారులు ఒలంపిక్ స్థాయికి ఎదుగాలని అన్నారు. జూడో క్రీడ రాష్ట్రంలో క్రేజీగా ఉండే క్రీడా గా అవతరించబోతున్నదని తెలిపారు. ప్రతి ఒక్కరు యుద్ధ క్రీడ లాంటి జూడోలో శిక్షణ తీసుకోవాలని సూచించారు. ఆడపిల్లలకు ఆత్మ రక్షణగా జూడో క్రీడా ఎంతో తోడ్పడుతుందని వివరించారు. భువనగిరి కేంద్రంగా జూడో శిక్షణ కేంద్రం నిర్వహించాలని సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లా యువజన క్రీడ మండలి అధికారి ధనుంజయులు మాట్లాడుతూ



జిల్లా లో జూడో ఇతర క్రీడల్లో అత్యుత్తమంగా శిక్షణ కార్యక్రమాలు జరిగేలా త్వరలోనే అకాడమీలను యువజన క్రీడ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దేశంలో జూడో క్రీడలో తెలంగాణ క్రీడాకారులు పతకాల పంట పండిస్తూ తెలంగాణ కీర్తిని చాటుతున్నారు అని తెలిపారు. క్రీడల పట్ల ఆసక్తిగల కోచులు, సీనియర్ క్రీడాకారులు జిల్లాలో క్రీడా కేంద్రాలను ఏర్పాటు చేసి క్రీడల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా యువజన క్రీడా మండలి అధికారి కే ధనుంజయులు, తెలంగాణ జూడో సంఘం పరిశీలకులు సంతోష్ కుమార్, సి యాచ్.రాము, సంపత్ తో పాటు జిల్లా నుంచి జూడో క్రీడాకారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ ఉత్సవాలు

*ఆత్మకూరు(ఎం), జూలై 26 ప్రభాతవార్త:*



శ్రావణమాసం సందర్భంగా సరస్వతి విద్యాలయంలో బోనాల పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు గ్రామంలో బోనాలతో ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతలైన ఎల్లమ్మ తల్లి, ముత్యాలమ్మ తల్లి పోచమ్మ తల్లి దేవతలకు బోనాలు సమర్పించినారు. విద్యార్థిని విద్యార్థులు అమ్మవారి వేషధారణలో, పోతురాజు వేషధారణలో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ తౌర్ర విష్ణు మాట్లాడుతూ వర్షాలు బాగా కురవాలని, పాడి పంటలు బాగుండాలని అన్నారు. అలాగే ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య మాట్లాడుతూ బోనాల పండగ యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య , ఉపాధ్యాయులు చెరుకు విష్ణు, యాసిన్, సుధాకర్, లలిత, సంతోష, మహేశ్వరి, సంధ్య, మాధవి, కృష్ణవేణి, గంగా, లక్షి ్మ , ఉపేంద్ర, రేణుక, లావణ్య పాల్గొన్నారు.

# కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరులకు నివాళులు

*ఆత్మకూరు(ఎం), జూలై 26 ప్రభాతవార్త:*


కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో కార్గిల్ యుద్ధంలో దేశ రక్షణార్థం వీరోచితంగా పోరాడి అమరులైన ఇండియన్ ఆర్మీ జవాన్లకు నేతాజీ విగ్రహం వద్ద అమరులైన జవాన్లకు కొవ్వొత్తులను వెలిగించి శనివారం నివాళులు అర్పించారు. నాటి యుద్ధంలో పాక్పై విజయం కోసం జవానులు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్షులు దొంతరబోయిన మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి యాస మహేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు దొంతరబోయిన భాస్కర్, చెరుకు శ్రీనివాస్, ప్రతి కంఠం శంతన్ రాజు, పోతగాని మల్లేష్ గౌడ్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో గేదె మృతి

*ఆత్మకూరు ఎం జూలై 26 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కాప్రాయపల్లి గ్రామంలో శనివారం గేదె విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు రైతు దేవినేని వినోద్ తెలిపారు. మృతి చెందిన గేదె సుమారు రూ.1లక్ష రూపాయల విలువగల గేదె మరణించడంతో తనకు నష్టం వాటిల్లిందని విద్యుత్ శాఖ తనకు న్యాయం చేయాలని, ప్రభుత్వం వెంటనే అందుకోవాలని కోరాడు.

## భువనగిరి వార్త



# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*భువనగిరి రూరల్ జూలై 26 ప్రభాతవార్త*



:జిల్లాలో కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితులు ఎదురైతె వెంటనే కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్ నెంబర్ నం. 08685293312. సమాచారం అందించి, అధికారులు తగు చర్యలు తీసుకోవడానికి ప్రజలు సహకరించాలని కోరారు. సిబ్బంది 24/7 కలెక్టరేట్లో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

# కష్టపడ్డ నాయకులకు స్థానిక సంస్థల్లో పెద్దపీట

# స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేస్తాం

*బొమ్మలరామారం జూలై 26 ప్రభాతవార్త:*



బిజెపి పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు రానున్న రోజుల్లో జరిగే స్థానిక ఎలక్షన్లో పెద్దపీట వేస్తామని బిజెపి రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం అన్నారు మండల పార్టీ అధ్యక్షులు వినోద్ నాయక్ మండలంలోని చీకటి మామిడి గ్రామ కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మండల కేంద్రంలో అధిక స్థానాల్లో బిజెపి జెండా ఎగరవేస్తామని అన్నారు. పఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు విశ్వాసం కోల్పోయారని ఆయన అన్నారు. బిజెపి కార్యకర్తలు అంతా సైనికుల్లా పనిచేసే విజయం సాధించే దిశగా అడుగులు వేయాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ క్రార్యక్రమంలో కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి మండల సీనియర్ నాయకులు గోపాల్.రవీందర్ రెడ్డి.రంగారామా గౌడ్ ఎలబోయిన రవిశంకర్. భాస్కర్. జైపాల్ రెడ్డి చీర గణేష్ మరియు నాయకులు పాల్గొన్నారు...

# దశదినకర్మలో పాల్గొన్న బండారు దత్తాత్రేయ

*భువనగిరి రూరల్ జూలై 26 ప్రభాతవార్త*

:భువనగిరి మండలంలోని కునూరు గ్రామ మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డోకె బాలకృష్ణ దశదిన కర్మ కార్యక్రమంలో శనివారం హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొని నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్లమెంటు ఇంచార్జ్ క్యామ మల్లేష్, జనగాం పాండు, ఎనబోయిన ఆంజనేయులు, కేశపట్నం రమేష్, బల్గూరి మధుసూదన్ రెడ్డి, అతికం లక్షీ ్మనారాయణ, అబ్బగాని వెంకటేష్, జిల్లా నాయకులు డా "ర్యాకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దశదినకర్మలో పాల్గొన్న బండారు దత్తాత్రేయ భువనగిరి రూరల్ జూలై 26 ప్రభాతవార్త :భువనగిరి మండలంలోని కునూరు గ్రామ మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డోకె బాలకృష్ణ దశదిన కర్మ కార్యక్రమంలో శనివారం హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొని నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్లమెంటు ఇంచార్జ్ క్యామ మల్లేష్, జనగాం పాండు, ఎనబోయిన ఆంజనేయులు, కేశపట్నం రమేష్, బల్గూరి మధుసూదన్ రెడ్డి, అతికం లక్షీ ్మనారాయణ, అబ్బగాని వెంకటేష్, జిల్లా నాయకులు డా "ర్యాకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో నిలిచిన వర్షపు నీరు...

## ...విషజ్వరాల నివారణకు చర్యలు చేపట్టాలి ....ప్రజల డిమాండ్

గట్టుప్పల్, 26జూలై, ప్రభాతవార్త: గట్టుప్పల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో గత కొన్నిరోజులగా కురుస్తు్న వర్షాల కారణంగా వర్షపు నీరు నిలిచి, రోడ్లుపై, ఇండ్లముందు మురికి నీరు పేరకుపోయింది. ఈ పరిస్థితుల్లో దోమల వ్యాప్తికి అనుకూలంగామారడంతో గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాల భయం నెలకొంది. చిన్నపిల్లలు, వృధ్ధులు ఇప్పటికే జ్వరాలతో బాధపడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. గ్రామాల్లో పలు ప్రాంతాల్లో పరిస్థితి మరింత దిగజారుతుందన్న భయంతో ప్రజలు ఆరోగ్య సమస్యలపై ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ఇప్పటికే ఆయా గ్రామాల పంచాయతీ సిబ్బందిని పలుమార్లు సంప్రదించి బ్లీచింగ్‌పౌడర్ చల్లాలని, నీటినిల్వలు తొలగించాలని కోరినట్లు తెలిపారు. అయినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని వారు తీవ్ర నిరాశను వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు ఆరోగ్యశాఖ ఆరోగ్య శిభిరాలు నిర్వహిస్తుంది. మరోవైపు స్థానికంగా చర్యలు తీసుకోకపోవడంతో పలు ప్రశ్నలకు తావిస్తుందని, కాలనీలో నిలిచిన వర్షపు నీటివల్ల



స్కూల్ వెళ్లే పిల్లలు కూడా ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు చెబుతున్నారు. విషజ్వరాలు ప్రబలముందే వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లించి, డ్రైనేజీ నీరు తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు దీనిపై వెంటనే స్పందించాలని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# అసత్య ప్రచారాలు చేస్తే ఖబర్దార్...

## ...కార్యకర్తల సహనాన్ని పరీక్షించొద్దు... ...కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి

*కొండమల్లేపల్లి, 26జూలై, ప్రభాతవార్త:* దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్‌పై సోషల్ మీడియాలో, వివిద పత్రికల్లో వచ్చిన విషయాలను ఖడిస్తున్నట్లు కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ఊట్కూరి వెమన్‌రెడ్డి తెలిపారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ క్యాంపు కార్యాలయంలోఉన్న సామాగ్రి, ఫర్నీచర్, ఏసీలు, సోఫాసెట్, ఆఖరికి బాత్రూం సబ్బుపెట్టెను కూడా వదలకుండా వారు ఎత్తుకొనిపోయారని, వాటిపై దొంగతనాలు చేశారని పోలీస్ స్టేషన్‌లో అధికారులు ఫిర్యాదు చేశారని తెలిపారు. క్యాంపు కార్యాలయంలో టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రవీద్రకుమార్ సామాగ్రీ తీసుకుపోవడంతోనే రీన్నోవేషన్ చేయించారని తెలిపారు. ఇది వారి వ్యక్తిగత ఇల్లుకాదని, క్యాంపు కార్యాలయంలో వసతులు ఏర్పాటు చేయడంకూడా తప్పేనా అని ప్రశించారు. ఎమ్మెల్యే బాలునాయక్‌ఖు దేవరకొండలో సొంత ఇల్లు ఉందని యూట్యూబ్‌లో వచ్చిన వార్త అవాస్తమన్నారు. ఎక్కడ ఉందో చూపించాలన్నారు. ఆలాగే పలు ఛానల్స్ లో ఎమ్మెల్యే తన ఇంటికి రీన్నోవేషన్ చేయిస్తున్నారని చెబుతున్నారని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేయించారని, గతంలో అక్కడ నిర్మాణ లోపాలు ఉండటంవల్లే రీ కన్‌స్ట్రక్షన్ చేయడం జరిగిందని, దీనిపై టిఆర్ఎస్ సోషల్ మీడియా అసత్య ప్రచారాలు చేయడం తగదని, టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన క్యాంపు కార్యాలయంలో వర్షం వస్తే ఉండలేని పరిస్థితిలో ఉందని ఆయన తెలిపారు. దొంగతనాలు చేసినవారుకూడా మాట్లాడటం విడ్డూరంగా



ఉందని అన్నారు. ఎమ్మెల్యే బాలునాయక్‌పై సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేదిలేదని ఖబర్దార్ అని హెచ్చరించారు. బాలునాయక్ అభిమానులు, కార్యకర్తల సహనాన్ని పరీక్షించవద్దని హెచ్చరించారు.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎస్ఐ ఎం.సంజీవరెడ్డి

*గట్టుప్పల్, 26జూలై, ప్రభాతవార్త:* గట్టుప్పల్ మండలంలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం మండల ప్రజలకు పలు సూచనలు చేశారు. రానున్న రెండు మూడు రోజుల్లో మరిన్న భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పిల్లలు, పెద్దలు కరెంట్ స్తంభాలు, తీగల తాకవద్దని, పాడుపడిన ఇండ్లలో నివసించకుండా సురక్షిత ప్రాంతాలకు




తరలిపోవాలని అన్నారు. వాహనదారులు రోడ్లపై అతివేగంతో డ్రైవింగ్‌చేయవద్దని, రోడ్లపై గుంతల్లో నీరు నిలిచి ఉంటుందని, లోతు తెలియకుండా ప్రయాణించవద్దని అన్నారు. చేపలు పట్టేవారు, పశువులు మేపేవారు, గొర్రెల కాపర్లు వర్షంలో బయటకు వెళ్లవద్దని సూచించారు. రైతులు వ్యవసాయ బావులవద్దకు వెళ్లేటప్పుడు విద్యుత్ మోటార్ల విషయంలో జాగ్రత్తవహించాలన్నారు. ప్రమాద సమయంలో అత్యవసర సమయంలో డయల్ 100 ద్వారా పోలీసుల సహాయం కోరాలని అన్నారు. గట్టుప్పల్ మండలంలోని పలుప్రాంతాల్లో రోడ్లు జలపాతాల్లా మారుతున్నాయని, చెరువులు పొంగి పొర్లుతున్నాయని, మట్టిఇండ్లలో నివసించే ప్రజలు ఆంధోళన చెందుతున్నారని, ఈ నేపథ్యంలో పోలీసుల హెచ్చరికలు ప్రతిఒక్కరూ గమనించి పాటించాలని ఎస్ఐ సంజీవరెడ్డి తెలిపారు. మీ భద్రత మా బాధ్యతని ,ప్రజలు జాగ్రత్త వహించినప్పుడే అది నెరవేరుతుందని అన్నారు.

# చెరువుగా మారిన చెరుకుపల్లి ప్రభుత్వ పాఠశాల.....!!

## స్కూల్ కి వెళ్లాలంటే భయపడుతున్న విద్యార్థులు...

*!! ప్రభాత వార్త కేతేపల్లి జూలై26*

కేతేపల్లి మండలం చెరుకుపల్లి ప్రభుత్వ పాఠశాలలో గత కొన్ని నెలల కింద గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిధులు సీసీ రోడ్డు మంజూరు అయినది, రోడ్డు వేసిన తర్వాత మట్టి పోయడం మర్చిపోయాడు కాంట్రాక్టర్, గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా స్కూల్లోకి నీరు చేరి నిండు చెరువు లాగా మారింది, జిల్లా పరిషత్ పాఠశాల మండల ప్రాథమిక పాఠశాల రెండు ఉన్నాయి,



వీటితోపాటు క్రీడా ప్రాణంగం ఉంది, పిల్లలు ఆడుకోవడానికి ఎలాంటి ఆట వస్తువులు లేవు . నిధులు వచ్చినా కూడా దుర్వినియోగం అయినవి, పేరుకుమాత్రమేక్రీడా, ప్రాణంగామనిచెప్తు



న్నావిద్యార్థులు, స్కూల్ కి మెయిన్ గేటు లేక రాత్రి వేళలో మందుబాబులకు అడ్డాగా మారింది, సీసీ రోడ్డుకాంట్రాక్టర్ పై, ఉపాధ్యాయులపై తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపునకు కృషి చేయాలి



*గట్టుప్పల్, 26జూలై, ప్రభాతవార్త:* స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బిజెపి జెండా ఎగురవేయాలన్నదే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కంచర్ల గోవర్ధన్‌రెడ్డి అన్నారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో శనివారం బిజెపి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై మండలస్థాయి కార్యశాల నిర్వహించారు. మండల అధ్యక్షులు రావుల ఎల్లప్ప అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి గోవర్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ స్థానిక ిసంస్థల ఎన్నికల్లో బిజెపి జెండాఎగరువేయడమే లక్ష్యంగా బూత్‌స్థాయి నాయకులు, కార్యకర్తలు సమాయత్తంకావాలని, ప్రజల్లోకి వెళ్లి పార్టీ సిద్ధాంతాలను చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కన్వీనర్‌గా చిలువేరు దుర్గయ్య, ఓబిసి ఉపాధ్యక్షుడు కంపే దుర్గయ్య, ప్రధాన కార్యదర్శులు నాగులగాని శ్రీనివాసులు, ఇడం రాజు, ఉపాధ్యక్షుడు జంపాల సుధాకర్, సీనియర్ నాయకులు రాపోలు మార్కండేయ, నర్రా పరమేష్, జెల్ల విష్ణు ,మండల నాయకులు, శక్తి కేంద్ర ఇంచార్జ్‌లు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆరోపణలు నిరాధారం

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నామని జగన్నాథం



*గట్టుప్పల్, 26జూలై, ప్రభాతవార్త:* కాంగ్రెస్‌పార్టీపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నామని జగన్నాథం అన్నారు. శనివారం గట్టుప్పల్ మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలు, బ్యానర్లు రాత్రివేళ దుండగులు చేసిన ఘటనను కాంగ్రెస్ కార్యకర్తలపై మోపడం సరికాదని, ఇది కుతంత్రమని, పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఎవరో చేసిన పనికి కాంగ్రెస్ కార్యకర్తలపై ఆరోపణలు చేయడం తగదని, ఇది శాంతియుత వాతావరణాన్ని కలుషితం చేసే కుట్రగా భావిస్తున్నామన్నారు. అవసరమైతే చట్టబద్ధంగా పోరాడేందుకు సిద్ధమని స్పష్టం చేశారు. నిరాధార నిందలు మోపితే సహించేది లేదని హెచ్చరించారు. సంబంధిత అధికారులను ప్రశ్నించాల్సిందిపోయి కాంగ్రెస్ కార్యకర్తలపై విమర్శలు సబబుకాదని అన్నారు. ఇదిలా ఉండగా, రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమానికి వచ్చే ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతూ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన ఫెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చింపివేయడంపట్ల జగన్నాథం తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్‌పార్టీకి పెరుగుతున్న ఆధరణ చూసి ఓర్వలేక కొందరు చేసిన చర్య అని, ఈ ఘటనకు సంబంధించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులను, పోలీసులను కోరుతామని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో చెరిపల్లి సత్తయ్య, రావుల పర్వతాలు, నామని బుచ్చయ్య, మోదుగు బాలిరెడ్డి, భీమనపల్లి మల్లేష్, చెరిపల్లి ఆంజనేయులు, పగిళ్ల యాదయ్య, పగిళ్ల శంకరయ్య, కర్నాటి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ఇంద్రజాల ప్రదర్శన.....!!

...!! ప్రభాతవార్తర్ నకిరేకల్ జులై 26

నకిరేకల్ పట్టణంలోని సీనియర్ మెజీషియన్, మోటివేషనల్, పర్సనాలిటీ డెవలప్మెంట్ స్పీకర్ జి. రామకృష్ణ ఆధ్వర్యంలో నకిరేకల్ లోని షిరిడి సాయి కళ్యాణ మండపంలోశనివారం నిర్వహించిన మెగాఇంద్రజాల ప్రదర్శన విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది, పలు ప్రదర్శనలతో మెజీషియన్ రామకృష్ణ విద్యార్థులను ఉర్రూతలూగించారు, వారిలో సైన్స్ పట్ల ఆలోచనలు రేకెత్తించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో ఇష్టపడి ఆసక్తితో చదవాలని, తరగతి గదిలో చెప్పిన పాఠాన్ని అదే రోజు మరోసారి సొంతంగా



రివిజన్ చేసుకోవడం వల్ల అది గుర్తుండిపోతుందని, పరీక్షల్లో విజయం సాధించేందుకు దోహదపడుతుందని మెజీషియన్ రామకృష్ణ చెప్పారు, ఈ సందర్భంగా మెజీషియన్ రామకృష్ణను లయన్స్ క్లబ్ మాజీ జోన్ చైర్మన్ లయన్ రావిరాల అశోక్, అధ్యక్షుడు లయన్



కందాల ప్రేమ్నాద్ రెడ్డి, సన్మానించారు, శాస్త్ర స్కూల్, నాగరాజు అకాడమీ, న్యూ విజన్, ఎస్ పి ఆర్ గౌతమి స్కూల్ స్టాప్ సిబ్బంది, వివిధ పాఠశాలలకు చెందిన వేల సంఖ్యలో విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.




## అపజయాలు విజయానికి సోపానాలు



ప్రభాత వార్త నకిరేకల్ జూలై 26

నకిరేకల్ విద్యార్థులు చిన్ననాటి నుండే ఉన్నత లక్ష్యాలతో ముందుకు వెళ్లాలని నటుడు నిర్మాత ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ బెల్లి జనార్ధన్ సూచించారు, నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ట్రస్మా సహకారంతో శనివారం స్థానిక శకుంతల ఫంక్షన్ హాల్ లోజరిగిన యువ వికాస్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు, అపజయాలయానికి సోపానాలనివివరించారు యువత విద్యార్థులు డ్రగ్స్ మద్యం ధూమపానం లాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా మెలగాలన్నారు దానివల్ల కలిగే నష్టాలు ఎల్ఈడి స్క్రీన్ పై విద్యార్థులకు కళ్లకు కట్టినట్లు వివరించారు తల్లిదండ్రుల ఆశయాలను వమ్ము చేయకుండా చిన్ననాటి నుండే కష్టపడి భవిష్యత్తును మంచిగా తీర్చిదిద్దుకోవాలని చెప్పారు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ట్రస్మా అధ్యక్షుడు, ఎర్ర శంభు లింగారెడ్డి ప్రోగ్రాం చైర్మన్ గా వ్యవహరించారు, ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ వై మోహన్ రెడ్డి, రీజియన్ చైర్మన్ సంతోష్ కుమార్, జోన్ చైర్మన్ బుడిగె శ్రీనివాసులు, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, ట్రస్ట్ చైర్మన్ ఎర్రామ్మోహన్రావు, మండల విద్యాధికారి నాగయ్య, ట్రస్ట్ కార్యదర్శి ఎల్లపు రెడ్డి యాదగిరి, రెడ్డి, క్లబ్ కార్యదర్శి సూర్యచంద్రరావు, క్లబ్ ప్రతినిధులు గుర్రం అంతయ్య, దైద రవీందర్, వరకాంతం నారాయణరెడ్డి, సామంతపురి మురళి ఉప్పల సంతోష్, ట్రస్మా మండల కార్యదర్శి కన్నయ్య గౌడ్, పట్టణంలోని వివిధ పాఠశాల చెందిన కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు యువ వికాస్ సదస్సుకు సుమారు 2000 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు.

## ఇంద్రసేనారెడ్డి మృతికి మాజీ జెడ్పిటిసిల సంతాపం



కట్టంగూర్, జులై 26, ప్రభాతవార్త,

కట్టంగూరు గ్రామపంచాయతీ పరిధిలోని మీరసాహెబ్ గూడెం ఆవాసానికి చెందిన చింతల ఇంద్రసేనారెడ్డి అనారోగ్యంతో మృతిచెందడంతో ఆయన మృత దేహానికి కట్టంగూర్ మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహాలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎంపీటీసీ గట్టిగొర్ల సత్తయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకు యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, కొంపెల్లి యాదయ్య గౌడ్, మర్రి రాజరత్నం, ముక్కామల శేఖర్, బొడ్డుపల్లి సైదులు, గాదగోని వెంకన్నగౌడ్, రెడ్డిపల్లి వీరస్వామి, గోశిక అంజన్ కుమార్, సోమగాని రామకృష్ణగౌడ్, పోగుల చంద్రయ్యగౌడ్, బుచ్చాల వెంకన్న గౌడ్, మేడి విజయ్ కుమార్, చింతల కొండల్ రెడ్డి, చిక్కుల్ల లింగయ్య, మద్దెల గణేష్, ఐతగోని సైదులు గౌడ్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ నమ్ముల సత్యనారాయణగౌడ్, మాజీ వార్డు మెంబర్ గుండు శేఖర్, చింతల కోటిరెడ్డి, చెరుకు శ్రీను, సత్తిరెడ్డి, గుండు రాంబాబు, గుండు వెంకన్న, సుంకరబోయిన ఎల్లయ్య, చెరుకు నరసింహ, మేడి మనోజ్ తదితరులు ఉన్నారు.

## కుమ్మర్ల తొలి బోనాల జాతరను విజయవంతం చేయాలి!!



చిట్యాల రూరల్, జూలై 26, ప్రభాతవార్త:

తెలంగాణ కుమ్మర సంఘం నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 27న కనగల్ మండలంలోని ధర్వేశిపురం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి నిర్వహించనున్న శ్రావణ మాసం తొలి బోనాల జాతరను విజయవంతం చేయాలని బోనాల జాతర కో కన్వీనర్ తాడూరి చంద్రం పిలుపునిచ్చారు. శనివారం చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో బోనాల జాతర ప్రచార కరపత్రాన్ని ఆసంఘం నాయకులతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమ్మర వంశానికి ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా ప్రాధాన్యం కలిగిన తొలి బోనాల జాతరను ఘనంగా నిర్వహించేందుకు అందరూ ఏకతాటిపైకి రావాలన్నారు. జిల్లాలోని గ్రామాల నుంచి కుమ్మర బంధువులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల కుమ్మర యువజన సంఘం అధ్యక్షుడు పాకాల దినేష్, సంఘం సభ్యులు పాకాల సత్యనారాయణ, అయిలయ్య, మల్లేష్, యాదయ్య, శంకరయ్య, వినోద్, మధు, రాకేష్, విశ్వతేజ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ యూరియాను దారి మళ్లిస్తే క్రిమినల్ కేసులు!!

### వెలిమినేడులో డీఈఎఫ్ కౌంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్,ఎస్పీ



చిట్యాల రూరల్, జూలై 26 ప్రభాతవార్త

:వ్యవసాయానికి మాత్రమే వినియోగించాల్సిన సబ్సిడీ యూరియాను ఇతర అవసరాల కోసం దారి మళ్లిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు. శనివారం చిట్యాల మండలంలోని వెలిమినేడు వద్ద రహదారిపై ఉన్న యాడ్ బ్లూ డీఈఎఫ్ (డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్) సేల్ కౌంటర్‌ను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. డీఈఎఫ్ తయారీకి వాడుతున్న యూరియా ఎక్కడి నుండి వస్తోంది, వ్యవసాయానికి కేటాయించిన సబ్సిడీ యూరియా ఏమైనా వాడుతున్నారా అని అధికారుల బృందంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వం సబ్సిడీపై అందించే యూరియాను వ్యవసాయ పనులకు మాత్రమే, పరిశ్రమలకు ఇండస్ట్రీ యూరియానే వాడాలన్నారు. జిల్లాలోని పీఏసీఎస్, రైతు సేవా కేంద్రాల ద్వారా విక్రయిస్తున్న ఎరువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి వ్యవసాయేతర పనుల కోసం సబ్సిడీ ఎరువులను ప్రత్యేకించి యూరియాను దారి మళ్లిస్తే వారిపై కఠిన చర్యలు, కేసులు తప్పవని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ సబ్సిడీ యూరియాను వ్యవసాయ పనులకు మాత్రమే రైతులు వినియోగించుకోవాలని, పరిశ్రమలవైపు మళ్లించడం చట్టపరంగా నేరం అన్నారు. సబ్సిడీ యూరియాను ఏదైనా పరిశ్రమలు ఉపయోగిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఎరువుల అక్రమ రవాణాపై పోలీసుల ప్రత్యేక నిఘా బృందాలు, చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పోలీసులు తనిఖీలు ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, తహసీల్దార్ జి.కృష్ణ, మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గంగదేవిపాడు సొసైటీను సందర్శించిన సిపి

తల్లాడ, జులై 26, ప్రభాతవార్త

మండలంలోని గంగదేవి పాడు సొసైటీలో యూరియా సరఫరా చేస్తుండగా జిల్లా సిపి సునీల్ దత్ పరిశీలిం చారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా యూరియా పంపిణీ చేయాలని కోరారు. యూరియా కొరత ఉంటే సంబంధిత అధికారులు ఉన్నతాధికారులతో మాట్లాడి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావుతో మాట్లాడి సజావుగా పంపిణీ చేసేలా చూడాలని కోరినట్లు తెలిసింది. సిపి వెంట ఏఓ ఎండి. తాజుద్దీన్, ఏఈఓ త్రివేణి, ఎస్సై ఎన్. వెంకట కృష్ణ ఉన్నారు.



## పరమానందంకు మల్లేష్ యాదవ్ ఘన నివాళులు



కట్టంగూర్, జూలై 26, ప్రభాతవార్త,

కట్టంగూర్ మాజీ జడ్పిటిసి తరాల బలరామ్ తండ్రి తరాల పరమానందం ఇటీవల చనిపోవడంతో శనివారం భువనగిరి పార్లమెంటరీ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామా మల్లేష్ యాదవ్ సందర్శించి పరమానందం చిత్రపటంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈమేరకు మండలంలోని ముత్యాలమ్మగూడెంలో గల మాజీ జడ్పిటిసి తరాల బలరామ్ ఇంటికి వెళ్ళి, ఆయనతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నివాళులు అర్పించిన వారిలో క్యామా మల్లేష్ యాదవ్ తో పాటు కట్టంగూర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులుయాదవ్, పరడ మాజీ ఎంపీటీసీ సభ్యులు మంగదుడ్ల వెంకన్న, బెల్లి సుధాకర్, గోలి శివ తదితరులు ఉన్నారు.

# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 26 :



న్యావాదుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ లీగల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ అన్నారు. శనివారం నల్గొండలోని రెవెన్యూ అతిథి గృహంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు నాంపల్లి నరసింహ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా పదవులు పొందిన న్యాయవాదులు పార్టీ కార్యకర్తలకు తప్పనిసరిగా న్యాయ సహాయం అందించాలని కోరారు. పదవి పూర్తయిన తర్వాత పార్టీని విస్మరించడం సరైన విధానం కాదన్నారు. అదేవిధంగా పార్టీలో పని చేసిన న్యాయవాదులకే పార్టీ పరంగా వచ్చే పదవులలో అవకాశం కల్పించాలని అన్నారు. త్వరలో జరగబోయే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో అడ్వకేట్ ప్రొటెక్షన్, వెల్ఫేర్ బిల్లు పాస్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది న్యాయవాదులంతా హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాల నుంచి న్యాయవాదులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ అధికారంలో రావడంలో న్యాయవాదుల పాత్ర కూడా ఎంతో ఉందని తెలిపారు. న్యాయవాద వృత్తిలో ఎన్నో కష్టనష్టాలు ఉన్నాయని, వారి సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంత పరంగా చేస్తున్న కార్యక్రమాలన్నింటికీ న్యాయవాదులంతా మద్దతుగా ఉన్నారని తెలిపారు. న్యాయ వాదుల రక్షణకు ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు.నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సహకారంతో పిపీలు అయిన వారు తర్వాత కార్యకర్తలకు సమస్యలు వచ్చినప్పుడు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టులలో పార్టీ పరంగా పదవి వచ్చినంత సేపు పార్టీలో ఉండి ఆ తర్వాత పార్టీని, కార్యకర్తలను పట్టించుకోకపోవడం సరైన విధానం కాదని సూచించారు.

## పెన్షన్ దారులను ద్రోహం చేస్తే రేవంత్ ప్రభుత్వానికి పాపం తాకుతుంది

నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 26:

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుండే వికలాంగుల రూ 4000 ఉన్న పెన్షన్ రూ.6000 చేస్తామని, అలాగే వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు మరియు ఇతర చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 2016 నుండి 4000 పెంచుతామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ అధికారం పీఠం మీద కూర్చోగానే ఇచ్చిన హామీలను మరచిపోయి మోసం చేసిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. నల్గొండ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్, వీ హె చ్ పీ ఎస్ మరియు అనుబంధ సంఘాల సమీక్షా సమావేశం డా.అంబేద్కర్ స్ఫూర్తి భవన్ లో మాసారం వెంకన్న మాదిగ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ పెన్షన్ దారుల సంక్షేమం పట్ల అధికార పక్షానికి , ప్రతి పక్షానికి అవగింజంత చిత్తశుద్ధి కూడా లేదని అన్నారు. అధికార కాంగ్రెస్ పక్షం ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచడం లేదని, ప్రతిపక్షం పెన్షన్ పెంచాలని ప్రభుత్వాన్ని అడుగడం లేదని అన్నారు. ఇలాంటి సందర్భంలో యాభై లక్షల మందిగా ఉన్న వికలాంగులు వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులు, ఇతర పెన్షన్ దారుల పక్షాన మంద కృష్ణ మాదిగ పోరాటానికి శ్రీకారం చుట్టాడని అన్నారు. ఈ పోరాటం ఉధృత రూపం దాల్చకముందే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అన్ని రకాల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. వికలాంగులతో పాటు నిస్సహాయక స్థితిలో ఉన్న పెన్షన్ దారులకు పెన్షన్ పెంచకుండా ద్రోహం చేస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పాపం తాకుతుందని అన్నారు.దాని ఫలితం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ఉంటుందని అన్నారు. చేయూత పెన్షన్ పరిధిలో ఉన్న అన్ని రకాల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 1 వ తేదీన మిర్యాల గూడ పట్టణంలో వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల నల్లగొండ జిల్లా సన్నాహక సభను నిర్వహిస్తున్నామని, దీనికి ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ రాబోతున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అన్ని గ్రామాల నుండి పెన్షన్ దారులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమన్వయకర్త జానకి, రామయ్య చౌదరి, ఎం జే ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ మాదిగ, నల్గొండ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ, ఎం ఎం ఎస్ జిల్లా నాయకురాలు కురుపాటి కమలమ్మ మాదిగ, వీహెచ్ పీ ఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త వెంకన్న యాదవ్, ఊదరి నవీన్ వీ హెచ్ పీఎస్ నాయకులు నక్కా అశోక్, మేడబోయిన నగేష్, కట్ట యాదయ్య, గడ్డం ఉపేందర్, తుమ్మల లక్ష్మారెడ్డి, మదన్ నాయక్, ఎంఎస్ఎఫ్ నాయకులు బొజ్జ బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## పరమవీరచక్ర కల్నల్ సంతోష్ కుమార్ విగ్రహం ఆవిష్కరణ

నల్లగొండ, ప్రభాతవార్త, జులై 26 :

భారత్ భూభాగాన్ని కాపాడడం కోసం చైనా సైనికులతో సరిహద్దులో వీరొచిత పోరాటం చేసి 2020 జూన్ 15వ తేదీన గాల్వాన్ లోయలో అసువులు బాసిన కర్నూల్ పరమవీరచక్ర సంతోష్ కుమార్ విగ్రహాన్ని కార్గిల్ దివాస్ దినోత్సవం సందర్భంగా స్థానికంగా ఉన్న ఆర్య సమాజంలోని జై జవాన్ సైనిక శిక్షణ కేంద్రంలో దాత ఈగ దయాకర్ గుప్త అందజేసిన సంతోష్ కుమార్ విగ్రహాన్ని అమరవీరుడు సంతోష్ కుమార్ తల్లిదండ్రులు బికమల ఉపేందర్ మంజులలు విగ్రహాన్ని ఆవిష్కరించారు. సందర్భంగా అమరవీరుడు సంతోష్ కుమార్ కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కల్నల్ సంతోష్ కుమార్ తల్లిదండ్రులకు సైనిక కేంద్రం నిర్వాహకులు కొండోజు సత్యనారాయణ పుష్పాలతో పాదపూజ చేసి శాలువాలతో ఘనంగా సన్మానించి జాతీయ పతాకాన్ని అందజేసి సత్కరించారు.ఈ సందర్భంగా పరమవీరచక్ర కల్నల్ సంతోష్ల్ కుమార్ తండ్రి ఉపేందర్ మాట్లాడుతూ తన కుమారుడు దేశ సేవలో అమరుడు అవడం దేశ మొత్తం తన కుమారుని గౌరవించి కీర్తించడం గర్వకారణంగా ఉందన్నారు. తన కుమారుని వలేనేటి యువత సైన్యంలో చేరి దేశ రక్షణకు పాటుపడాలన్నారు. గాల్వాన్న కార్గిల్లో పల్గాంలలో ఎంతోమంది సైనికులు దేశం కోసం పోరాడి వీర మరణం చెందారని వారందరికీ నివాళులర్పిస్తున్నటిలు లుతెలిపారు .తన కుమారుని సాహసాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం అత్యున్నతమైన పరమవీరచక్ర బిరుదునివ్వడం తనకు తన కుటుంబానికి ఈ దేశం ఎంతో గౌరవం ఇచ్చినట్లు అయిందని అన్నారు. విగ్రహ దాత ఈగ దయాకర్ గుప్తా మాట్లాడుతూ సంతోష్ కుమార్ దేశం కోసం ప్రాణాలర్పించడం గర్వంగా ఉందని సూర్యాపేటలో తాము సంతోష్ కుమార్ భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సంతోష్ కుమార్ విగ్రహాన్ని భారీ స్థాయిలో ఏర్పాటు చేస్తామన్నారు. సంతోష్ కుమార్ ఈ దేశానికి గర్వకారణమన్నారు .సైనిక కేంద్రం నిర్వాహకులు ఎక్స్ సర్వీస్మెన్ కొండోజు సత్యనారాయణ మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో తాను కూడా పాల్గొనానని సంతోష్ కుమార్ ని స్ఫూర్తిగా చూసుకొని భావి భారత సైనికులను తయారు చేయడానికి శిక్షణ కేంద్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో. లైన్స్ క్లబ్ నల్గొండ సభ్యులు వివిధ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొని సంతోష్ కుమార్ కు ఘన నివాళులర్పించి ఆయన తల్లిదండ్రులను సన్మానించారు కార్యక్రమంలో కూరెల్లి శ్రీనివాసచారి సైనిక శిక్షణ పొందుతున్న యువతీ యువకులు పాల్గొన్నారు.



## తిప్పర్తిలో ఆకస్మిక తనిఖీ చేసిన ఎండి మార్క్ పెడ్ శ్రీనివాస్

జులై 26 ప్రభాతవార్త తిప్పర్తి



తిప్పర్తి మండల కేంద్రంలోని పిఏసిఎస్ సెంటర్లో నిల్వ ఉన్న ఎరువులను ఎండి మార్క్ పెడ్ శ్రీనివాస్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన వెంట నల్గొండ జెడిఎ పాల్వాయి శ్రావణ్ కుమార్ డి సి ఓ నల్గొండ మార్క్ పెడ్. తిప్పర్తి మండల వ్యవసాయ అధికారి సన్నీ రాజ్ పిఏసిఎస్ సిబ్బంది ఉన్నారు ఈ సందర్భంగా మార్క్ఫెడ్ ఎండి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో 1.70.000 మెట్రిక్ క్ టన్నుల యూరియా నిల్వ ఉన్నదని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 24 వేల మెట్రిక్ టన్నుల యూరియా కాంప్లెక్స్ 30 వేల టన్నులు పొటాస్ 30000 టన్నులు నిల్వ ఉన్నాయని తెలిపారు. పంట విస్తీర్ణం బట్టి ఎరువులు సరఫరా చేస్తామని అన్నారు రైతులకు ఎలాంటి ఎరువుల కొరత లేదని తెలిపారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూసుకునే బాధ్యత సంబంధిత అధికారులపై ఉన్నదని ఏ రైతుకు ఇబ్బంది కలవకుండా చూడాలని సూచించారు

## ఎన్ జి కళాశాల అతిథి అధ్యాపకుల ఇంటర్వ్యూ లు వాయిదా

నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 26:

నాగార్జున ప్రభుత్వ కళాశాల అతిథి అధ్యాపకుల ఇంటర్వ్యూ లు ఈ నెల 28కి బదులుగా 29న జరుగుతాయని ప్రిన్సిపాల్ డా. ఎస్. ఉపేందర్ తెలిపారు. ఈ నెల 28న సోమవారం రోజున కళాశాలలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహిస్తున్న సి ఎస్ ఐ ఆర్ నెట్ పరీక్ష ఉన్నందున ఇంటర్వ్యూ లు వాయిదా వేస్తున్నామని అన్నారు. మంగళవారం 29న యధావిధిగా ఉదయం పదిన్నర గంటలకు ఇంటర్వ్యూ లు ప్రారంభమవుతాయని తెలిపారు. అన్ని సబ్జెక్ట్ ల అభ్యర్థులు ఈ మార్పును గమనించి ఈ నెల 29న కళాశాలకు రావాలని తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

హాలియా, ప్రభాతవార్త, జూలై 26:



స్థానిక సంస్థల ఎన్నికలకు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, సిద్ధం కావాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పిలుపునిచ్చారు. శనివారం హాలియాలోనీ తన నివాసంలో ఏర్పాటు చేసిన పెద్దవూర మండల ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం హాయంలో చేసిన అభివృద్ధి, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ హాయంలో ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని,గ్రామాల్లో చర్చ పెట్టి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. వార్డు మెంబర్ నుండి ఎంపీపీ, జెడ్పీటీసీ వరకు బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్త కష్టపడి పని చేయాలని, పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని తెలిపారు..రెండు సంవత్సరాలు ఓపిక పడితే కెసిఆర్ ప్రభుత్వం వస్తుందని కార్యకర్తలు అందరూ ధైర్యంగా ఉండాలని అని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జటావత్ రవి నాయక్, మాజీ ఎంపీపీ సలహాదారుడు చెన్ను సుందర్ రెడ్డి, పొదిల శ్రీనువాస్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమావత్ రవి నాయక్, శ్రీకర్ నాయక్, రావుల శ్రీను, లక్ష్మణ్, రాజేష్ నాయక్, దశ్రు నాయక్, రాజేష్ నాయక్, గురువారెడ్డి, చీనా నాయక్, బాలవర్ధి రాజు, నల్లమెట్టి భాస్కర్, శ్రీనివాస చారి, శశిధర్ రెడ్డి, చేన్ను వెంకట్ రెడ్డి, వెంకటేశ్వరరావు, వెంకటయ్య, గోపి, హరి నాయక్, ఎల్లయ్య గౌడ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయడంలో విఫలం :సిపిఎం

**మునగాల జులై 26 ప్రభాతవార్త**

కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు అధికార దాహంతో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి, అధికారం చేజిక్కించుకున్న తర్వాత హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు.శనివారం మాధవరం సిపిఎం పార్టీ గ్రామశాఖ సమావేశంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని అక్రమ సంపాదన వెలికి తీస్తామని అన్నారు. సంవత్సరంకు ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం అధిక్నార లోకి వచ్చిన



తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను నేడు పూర్తిగా కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను మార్చి వేస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ప్రైవేటుపరం చేసే వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చి కంపెనీ వ్యవసాయ విధానాలు అమలు చేయాలని చూసిందన్నారు. ఈ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఢిల్లీలో 13 నెలల పాటు ఢిల్లీ నగరాన్ని దిగ్బంధనం చేస్తే మోడీ దిగివచ్చి వ్యవసాయ చట్టాలను అమలు చేయటం రద్దు పరిచారని అన్నారు స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర. స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు బట్టు నాగయ్య, ఆరే .రామ కృష్ణ రెడ్డి, శాఖా కార్యదర్శులు వీరబాబు, వీరస్వామి, శేఖర్ రెడ్డి, జానకి రెడ్డి నారాయణరెడ్డి, సుందరయ్య ,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# 2024 డీఎస్సీలో వికలాంగులకు రేవంత్ ప్రభుత్వం అన్యాయం చేసింది

**మునగాల జులై 26 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2024 డీఎస్సీ నియామకాల్లో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించి స్పెషల్ బీఈడీ అభ్యర్థులకు చేసిన అన్యాయాన్ని వెంటనే సవరించి స్పెషల్ బీఈడీ అభ్యర్థులకు 100!! రిక్రూట్మెంట్ తో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో నిర్వహించిన వికలాంగుల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అడుగడుగున వికలాంగుల కు సమాజంలో వివక్షత ప్రదర్శిస్తుందని డీఎస్సీ నియామకల్లోనూ ప్రత్యేక అవసరాలు ఉన్న



పిల్లలకు బోధించే ఉపాధ్యాయ నియాకాల్లోనూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు బోధించే స్పెషల్ బీఈడీ అభ్యర్థులకు 100!! రిక్రూట్మెంట్ తో డీఎస్సీ ఉద్యోగ నియమకాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. వికలాంగుల పిల్లల పై ఉన్న వివక్ష కారణంగానే జనరల్ డిఎస్సి తరహాలోనే స్పెషల్ డిఎస్సీ అభ్యర్థులకు కూడా 30!! రిక్రూట్మెంట్, 70!! ప్రమోషన్లు చేపట్టేలా జీవో నెంబర్ 97ను తీసుకువచ్చి స్పెషల్ బీఈడీ చేసిన అభ్యర్థుల జీవితాలతో చెలగాట మాడిందని ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే స్పెషల్ బీఈడీ అభ్యర్థులకు చేసిన అన్యాయాన్ని సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో వికలాంగుల సంఘం మండల అధ్యక్షులు గోపిరెడ్డి. మదనమోహన్ రెడ్డి , కొల్లూరి .ఈదయ్య బాబు, వాక్కుడోత్. లాల్ సింగ్ ,డి .కృష్ణ ,కిషోర్ ,దుస్సా. సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహనతో ఉజ్వల భవిష్యత్తు

**కోదాడ, జూలై 26, ప్రభాతవార్త;**

విద్యార్థులు న్యాయ సేవల పై అవగాహన పెంచుకొని చదువుపై దృష్టి సారించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సయ్యద్ ఉమర్ అన్నారు. శనివారం పట్టణంలో రేస్ ఐఐటి, మెడికల్ బాలికల కళాశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుండి చట్టాలపై అవగాహన పెంచుకుంటే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని ముఖ్యంగా కళాశాలలో యువత ఏమాత్రం తప్పటడుగు



వేసిన భవిష్యత్తులో జీవితం అంధకారంగా మారే అవకాశం లేకపోలేదన్నారు. చట్టాలు, ఉచిత న్యాయ సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ర్యాగింగ్, మాదకద్రవ్యాల వినియోగం, ఫోక్సో చట్టాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకట రెడ్డి , బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య,సీనియర్ న్యాయవాది గట్ల నర్సింహారావు, టి.సీతారామరాజు, చలం ,దొడ్డ శ్రీధర్, జానీపాషా, కె.శరత్ కుమార్,ఆవుల మల్లిఖార్జున్, ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, మండవ మధు, శివశంకర్ దుర్గాప్రసాద్,పారా లీగల్ వాలంటీర్లు, మండల లీగల్ సర్వీస్ సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# డాన్‌బోస్కో కళాశాలలో ఫ్రెషర్స్‌డే సంబరాలు

**చండూరు,26జూలై,ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీలోగల డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారచు.ఈ సందర్భంగా సీనియర్ ఇంటర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు హృదయపూర్వక స్వాగతం పలికారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ తాను 2000-002విద్యాసంవత్సరంలో బైపిసి గ్రూప్‌లో ఈ కాలేజీలో విద్యను అభ్యసించానని,



కాలేజీ విద్యతోపాటు జీవిత నైతిక విలువలను అందించిందని తెలిపారు.సమయం చాలా విలువైనదని,ఇంటర్ దశలో విద్యార్థులు శారీరకంగా,మానసికంగా అనేక మార్పులు ఎదుర్కొంట3ఆరని,ఈ సమయంలో క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారిస్తే విజయం సాధించవచ్చని తెలిపారు .ఫ్రెషర్స్‌డే సందర్భంగా విద్యార్థులు వేదికపై ఉత్సాహం నింపారు.జూయర్‌లకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ కళాత్మక ప్రదర్శనతో ఆకట్టుకున్నారు.కార్యక్రమంలో కాలేజి కరస్పాండెంట్ ఫాదర్ రాజేష్,ప్రిన్సిపాల్ ఫాదర్ విల్సన్,ఫాదర్ మరియన్న,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఒక కంకర మిల్లులో బ్లాస్టింగ్ - గ్యాస్ లీక్?

**గరిడేపల్లి, జులై 26 ప్రభాతవార్త**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం లోని కీత వారి గూడెం గ్రామ శివారులోని ఒక కంకర మిల్లులో పెద్ద ఎత్తున బ్లాస్టింగ్ చేయడంతో గ్యాస్ లీక్ అయినట్లు సమాచారం. ఆ గ్యాస్ కీతవారిగూడెం గ్రామంలో వ్యాపించడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నట్లు తెలిసింది. చిన్నారులు, వృద్ధులు ఊపిరి పీల్చుకోవడం కష్టంగా ఉండి ఇబ్బంది పడినట్టు సమాచారం. గ్రామం మొత్తం ఒక విధమైన గ్యాస్ లాంటి వాసన వస్తుండడంతో ప్రజలంతా భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

### ...డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్



**చింతపల్లి,26జూలై,ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాల ప్రజలు సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ సూచించారు.శనివారం మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర నగర్ ప్రాథమిక ఆర్యోగ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది వివరాలు,ఓపి వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులపట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి వైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. గ్రామాలలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు అందుబాటులో ఉండి,వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని కోరారు.సమయపాలన పాటించి విధులకు హాజరుకావాలని,లేనియెడల శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామాలలో ఎలాంటి వ్యాధులు సోకకుండా ఏఎన్ఎంలు ఎప్పటికప్పుడు పర్యటించాలని సూచించారు.ఆయన వెంట వైద్యాధికారి వంశీకృష్ణతోపాటు వైద్య సిబ్బంది ఉన్నారు.

## బిజెపి కార్యకర్తల మరణం పార్టీకి తీరని లోటు

**చండూరు రూరల్,26జూలై,ప్రభాతవార్త:**



మండలంలోగల తుమ్మలపల్లి గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్తలు కాశమల్ల రాములు, దాసరి శ్రీనులు ఇటీవల మరణించారు.వారి కుటుంబాలను మునుగోడు నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కాసాల జనార్ధన్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి క్వింటా బియ్యం చొప్పున అందించారు.వారి కుటుంబాలకు బిజెపి నాయకులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు.కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు ,ప్రధాన కార్యదర్శి ఆవుల అశోక్‌యాదవ్,జిల్లా నాయకులు మాధగోని నాగార్జున,తుమ్మలపల్లి గ్రామస్తులు,తదిరులు ఉన్నారు

## .ఓపెన్ టెన్త్, ఇంటర్‌కు 31 లోగా దరఖాస్తు చేసుకోవాలి

**కట్టంగూర్, జులై 26, ప్రభాతవార్త,**

ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని, ఏలాంటి అపరాధ రుసుము లేకుండా జూలై 31 వరకు ఫీజ్ అడ్మిషన్ పొందవచ్చని కట్టంగూర్ ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్, మండల విద్యాధికారి అంబటి అంజయ్య, సహాయ కోఆర్డినేటర్ చిన్న చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి విద్యార్హతలు లేకుండా పదో తరగతిలో నేరుగా ప్రవేశం పొందవచ్చునని, పదో తరగతి పూర్తి చేసి ఇంటర్మీడియట్ పూర్తి చేయని వారు ఇంటర్ లో చేరవచ్చని పేర్కొన్నారు.

## అమర జవాన్ శ్రీనివాస్ రెడ్డికి ఘన నివాళి.

త్రిపురారం. ప్రభాతవార్త:

దేశ రక్షణ కొరకు చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన అమరుడు మిట్ట శ్రీనివాస్ రెడ్డి దేశం గర్వించదగిన వీర జవాన్ అని బారాస మాజీ మండల అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా మండలంలోని కొంత తాల లపల్లి గ్రామానికి చెందిన లాన్స్ నాయక్ మిట్ట శ్రీనివాస్ రెడ్డి కార్గిల్ యుద్ధంలో అమరుడైన అమర జవాన్ స్మృ త్యర్థం ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెళ్లయిన తొలినాళ్లలోనే కన్న తల్లిదండ్రులను, కట్టుకున్న భార్యని వదిలేసి దేశ రక్షణ కొరకు కార్గిల్ యుద్ధంలో పాల్గొని అసమాన ధైర్య సాహసాలు ప్రదర్శించి శత్రుదేశం పాకిస్తాన్ సైన్యాన్ని పతనం చేసి దేశ సరిహద్దుల్లో జాతీయ



జెండాను పాతిన ఆయన కీర్తి అజరామరమన్నారు. ఆయన స్ఫూర్తితో యువత దేశ సమగ్రత సమైక్యతలకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బైరం కృష్ణ, చింతకాయల యాదయ్య, వేణుగోపాల్ రెడ్డి, విజయ్, లక్ష్మణ్,మల్లికార్జున్ తదితరులున్నారు.

## పిఏసిఎస్ లో స్టాకును పరిశీలించిన మార్క్ ఫెడ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి.

వేములపల్లి, జూలై 26ప్రభాత వార్త



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువుల అమ్మకాలకు సంబందించిన రికార్డులను, గోడౌన్ లో నిల్వలు ఉన్న స్థాక్ ను పరిశీలించిన స్టేట మార్క్ ఫెడ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ, రైతులకు ఎరువులను అందుబాటులో ఉండేవిదంగా చూసుకోవాలని, ఎరువులు, విత్తనాలకు సంబందించిన సమాచారాన్ని అందుబాటులో ఉండాలని, తెలిపారు.కార్యక్రమం లో,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షులు జడ రాములు యాదవ్, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్,జిల్లా వ్యవసాయ అధికార శ్రవణ్ కుమార్, సహకార అసిస్టెంట్ రిజిస్ట్రార్ కృష్ణ, మండల వ్యవసాయ అధికారి కిషోర్, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ జ్యోతి, మార్కెటింగ్ ఇంచార్జి స్వామి, ఏఈఓ నితిన్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యదర్శి బోయిన పల్లి రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అమరులకు నివాళులు

మిర్యాలగూడ.జులై 26 ప్రభాతవార్త



పాకిస్తాన్ తో జరిగిన కార్గిల్ యుద్ధంలోఅమరులైన వీర జవాన్లకు శనివారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. అమర జవాన్ల చిత్రపటానికి పూలమాలలు వేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో భారత్ విజయానికి గుర్తుగా ప్రతి ఏటా జూలై 26న విజయ్ దివస్ జరుపుకోవాలని అమరుల స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య ధోనేటి శేఖర్,పిచ్చయ్య,తుకారం, శ్రీను,ప్రసాద్ సైదులు తదితరులు పాల్గొన్నారు

## అల్పాహార వితరణ అభినందనీయం ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ జులై జులై 26 ప్రభాతవార్త

ఏరియా ఆసుపత్రికి వచ్చిన రోగుల సహాయకులకులయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలోనిత్య ఉచిత అల్పాహార వితరణ చేపట్టడం అభినందనీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఆల్పాహార పంపిణీని శనివారం ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రారంభించి మాట్లాడారు. రోగుల సహాయకుల ఆకలి తీరుస్తూ చేపట్టిన మీల్స్ ఆన్ వీల్స్ ని నిరాటాంకంగా కొనసాగించాలని కోరారు. ఇదే స్ఫూర్తితో దాతల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు బి.ఎం. నాయుడు, రాంబాబు, అశోక్ కుమార్, ఎన్ ఆర్ ఐ దాతలు పృధ్విరాజ్, కావ్య, దర్శిని, మాశెట్టి శ్రీనివాస్, జోన్ చైర్మన్ లింగయ్య, కళావతి, దయానంద్, లావణ్యతదితరులు పాల్గొన్నారు.



## తాసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ

వేములపల్లి , జూలై 26ప్రభాత వార్త



వేములపల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి తాసిల్దార్ కార్యాలయం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కార్యాలయంలో ఉన్నటువంటి రికార్డ్ గది, కంప్యూటర్ గది అన్ని గదులను పరిశీలించడం జరిగినది. తాసిల్దార్ కార్యాలయానికి ప్రహరీ గోడ లేనందున కార్యాలయం, చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట వేములపల్లి తాసిల్దార్ బి .హేమలత, నాయక్ తహసిల్దార్ జి. కోటేశ్వరి, రెవిన్ ఇన్స్పెక్టర్ స్పందన, కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు దొంగల అరెస్టు ఆటో, గేట్ వాల్వ్ స్వాధీనం

### వివరాలు వెల్లడించిన వన్ టౌన్ సిఐ మోతీరామ్



మిర్యాలగూడ, జులై 26 ప్రభాతవార్త

మిర్యాలగూడ మున్సిపాలిటీకి చెందిన విలువైన పాత ఇనుమును అపహరించిన నలుగురు దొంగలను అరెస్ట్ చేసినట్లు మిర్యాలగూడ వన్ టౌన్ సిఐ మోతీరామ్ శనివారం తెలిపారు. వివరాల ప్రకారం... పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన కేదారి కోటేష్, కత్తుల సాయికుమార్, ఉబ్బపల్లి వేణు, ఈగల రాకేష్ లు ముఠాగా ఏర్పడి పాత మార్కెట్ యార్డులో వాటర్ ట్యాంక్ కింద గదిలో దాచి ఉంచిన టన్ను బరువున్న గేట్ వాల్వ్ ఈనెల 23న దొంగిలించి సమీపంలో ఉన్న కంపచెట్లలో దాచి పెట్టారు. గేట్ వాల్వ్ ను కేదారి కోటేష్ కు చెందిన ఆటోలో పాత ఇనుప షాప్ కి తరలిస్తుండగా, రాజీవ్ చౌక్ వద్ద వాహన తనిఖీ చేస్తున్న వన్ టౌన్ పోలీసులు గుర్తించినట్లు తెలిపారు. పట్టుబడిన వాల్వ్ విలువ సుమారు రూ. 80వేలు ఉంటుందని, నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. సమావేశం లో వన్ టౌన్ ఎస్ఐ ఏ.సైదిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ దైద సైదులు, కానిస్టేబుల్స్ సిహెచ్ వెంకటేశ్వర్లు, బి ప్రసాద్ లను ఎస్పి, డిఎస్పీ లు ప్రత్యేకంగా అభినందించారు.




## ఉత్తమ ప్రతిభ కలిగిన విద్యార్థులకు చేయూత

మాడుగులపల్లి, జులై 26ప్రభాతవార్త



పదవ తరగతి లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇందుగుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ లకు , ఆర్థిక సాయం అందించెందు కు దాతలు ముందుకు రావడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి తెలిపారు. ముదిరెడ్డి లింగా రెడ్డి జ్ఞాపకర్థం, ఉత్తమ ప్రతిభ కనబర్చిన, విద్యార్థినిలు, కుంచం శ్రీనిధి, పి శ్వేత, ఎస్ శిరీష లకు ఒక్కొక్కరికి పదివేల నగదును వారి కుటుంబ సభ్యులు,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్షం లతో కలసి అందచేశారు. కార్యక్రమంలోవారి వెంట,కట్టా రమణా రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నాగలింగమ్మ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు గ్రామస్థులు ఉన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బీజేపీ పోటీ

మాడుగులపల్లి, జులై 26ప్రభాత వార్త



రాబోయే స్థానిక ఎన్నికలలో, బీజేపీ పార్టీ అభ్యర్థి ప్రతి స్థానం నుంచి పోటీలో నిలబడాలని,గ్రామీణ ప్రాంతంలో మన కమలం వికసించాలని అందుకు ప్రతి ఒక్క కార్యకర్త,సిద్దంగా ఉండాలని బీజేపీ మండల కార్యవర్గ సమావేశానికి, దాయం భూపాల్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ లు ఏవి వచ్చిన, ఆయా రిజర్వేషన్ ల స్థానం నుంచి బీజేపీ నుంచి తప్పక పోటీలో ఉండేందుకు మండల బీజేపీ నాయకత్వం సిద్దంగా ఉండాలని మండల బీజేపీ అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమం లో బీజేపీ దళిత మోర్చా నాయకులు దాసరి నాగరాజు,పల్నాటి రాం రెడ్డి, బాల్నే కృష్ణ రెడ్డి, పొలాగాని ప్రభాకర్ గౌడ్, నల్లబోతు సైదులు,నాయకులు జక్కా ఇందిరా,ధరమళ్ళ నాగరాజు,యాదగిరి రెడ్డి, సైదులు, సురేష్ మొదలగువారున్నారు.

## ఎరువుల దుకాణదారులు నిబంధనలు పాటించాలి

మాడుగులపల్లి, జులై 26ప్రభాత వార్త

ఎరువుల దుకాణం వ్యాపారులు, ప్రభుత్వ నిబంధనలకు లో బడి ఎరువులను విక్రయించాలని, డీలర్లు ఈ పాస్ యంత్రం ద్వారానే విక్రయాలు జరపాలని, వ్యవసాయ అవసరాలకు మాత్రమే విక్రయించాలని, వ్యవసాయే తర, అవసరాలకు, విక్రయించిన, వినియోగించినా అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని, స్టేట్ మార్క్ ఫెడ్ మానేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మాడుగులపల్లి లోని ఇందుగుల రోడ్డునందు గల నాగార్జున డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ కి చెందిన ఎరువులు, విత్తన దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు, దుకానానికి చెందిన రిజిస్టర్ లను, స్టాక్ ను పరిశీలించారు. ఆయన వెంట జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, మార్క్ ఫెడ్ డిఎం,జ్యోతి,డిసిఓ,పత్యానాయక్, మండల వ్యవసాయ అధికారి శివరాం,ఎరువుల దుకాణా డీలర్లు మొదలగువారున్నారు.

# యూరియా సరఫరాపై రైతులు ఆందోళన చెందవద్దు

### ......రాష్ట్ర మార్క్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి



నేరేడుచర్ల జూలై 26 ప్రభాతవార్త

ప్రస్తుత వానకాలం సీజన్ లో రాష్ట్రానికి ఏడు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని ప్రతిపాదనలు పంపినట్లు రాష్ట్ర మార్క్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం నేరేడుచర్ల సహకార సంఘంలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ. రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకోని సరాసరి 9లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని అంచానా వేశాం అని తెలిపారు. కానీ ప్రస్తుత వానాకాలం సీజనల్లో లో 7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని ప్రతిప్రాదనలు పంపించగా ఇప్పటికే 6లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి చేరిందన్నారు. మరో లక్ష మెట్రిక్ టన్నులు రావాల్సి ఉందన్నారు. యూరియా సరఫరా పై రైతులు ఆందోళన చెందవద్దని అవసరమైన మేరకు సరఫరా అవుతుందని పేర్కొన్నారు, రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ పరిధిలో 1.52 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉందన్నారు. రాష్ట్రంలోని పర్టిలైజర్స్ దుకాణాలలో 49,590, సహకారం 36 వేలు, మార్క్ ఫెడ్ లో 5, 200, కంపెనీ గోదాంలలో 2500 మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నాయని తెలిపారు. ఒక్క జూలై నెలలోనే 31వేల మెట్రిక్ టన్నులను సరఫరా అయిందన్నారు. సూర్యాపేట జిల్లలోనే 9,800 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయినట్లు వెల్లడించారు. ప్రైవేటు వ్యాపారుల నుంచి 2,800, సోసైటీలలో 2,400, మార్కెడ్ ఆధ్వర్యంలో 4,600 మెట్రిక్ టన్నులు సరఫరా అయినట్లుతెలిపారు. కేంద్రం నుంచి వచ్చే యూరియాలో సగం ప్రైవేటు పర్టిలైజర్స్ దుకాణాలకు, మిగిలిన సగం సహకార సంఘాలకు అందిస్తున్నామని అన్నారు. యూరియా పంపిణీలో ఎటువంటి అవకతవకలు జరగకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఆయన వెంట ఉమ్మడి జిల్లా మార్క్ ఫెడ్ మేనేజర్ జ్యోతి, ఏడీఏ రవి, వ్యవసాయ అధికారి జావిద్, క్లస్టర్ రిజిస్టర్ అధికారి కమల, సహకార సంఘం సీఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు సకాలంలో బస్సు సౌకర్యం కల్పించాలి..

గరిడేపల్లి జులై 26, ప్రభాతవార్త



మ్తండలంలోని గడ్డిపల్లి ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆయా గ్రామాల విద్యార్థులకు సరైన సమయంలో బస్సు సౌకర్యం కల్పించి విద్యార్థుల ఇబ్బందులను తొలగించాలని బి.ఆర్.ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు జోగు అరవింద్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాఠశాలలకు సుమారు 300 మంది విద్యార్థులు పక్క గ్రామాలు దూపాడు, మర్రికుంట, పొనుగోడు, గరిడేపల్లి, కీతవారిగూడెం పలు గ్రామాల నుండి బస్సు ప్రయాణం చేసే వారిని కానీ సమయానికి బస్సులు రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. ఉదయం 9 గంటలకి బడికి చేరుకోవలసి ఉండగా సమయానికి రావలసిన బస్సు ముందుగా వెళ్లిపోవడం లేదా ఆలస్యంగా రావడంతో విద్యార్థులు ఇంటికి వెనుతిరిగి వెళ్లాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సాయంత్రం సమయంలో కూడా 4.15 నిమిషాలకు స్కూలు వదిలిన తర్వాత విద్యార్థులు ఇంటికి వెళ్లేందుకు సకాలంలో బస్సు రాక అనేక ఇబ్బందుల గురవుతున్నారన్నారు. సూర్యాపేట నుండి రావలసిన బస్సు డ్రైవర్లు నాలుగు గంటలకు వెళ్లిపోవడం లేదా ఐదు గంటల తర్వాత రావడం జరుగుతుందని ఇలా రావడం వల్ల విద్యార్థులు ఇంటికి వెళ్లేసరికి చీకటి పడి విద్యార్థులు హోంవర్క్ కూడా చేసుకోలేని దుస్థితి ఏర్పడుతుందన్నారు. దీనివల్ల విద్యార్థులు చదువుపై దృష్టి సారించలేక చదువులు వెనకబడి పోవడం జరుగుతుందని మారుమూల గ్రామాలైన కుతుబ్బీషాపురం నుండి విద్యార్థులు రావడానికి బస్సు సౌకర్యం లేక ప్రమాదకరంగా ఆటోలలో వెనకాల నిలబడి ప్రయాణం చేయాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కుతుబ్బీషాపురం నుండి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఉదయం మిర్యాలగూడ నుండి సూర్యాపేటకు వెళ్లే బస్సులు గడ్డిపల్లికి ఉదయం 9 గంటలకు చేరుకునేలా ఏర్పాటు చేయాలి అన్నారు. సాయంత్రం నాలుగు గంటల 15 నిమిషాలకు స్కూలు వదిలిన తర్వాత విద్యార్థులు తన నివాసాలకు వెళ్లేందుకు సూర్యాపేట నుండి మిర్యాలగూడ వైపు కి వెళ్లే బస్సు నాలుగు గంటల 20 నిమిషాలకు గడ్డిపల్లి చేరుకునేలా ఏర్పాటు చేయాలని విద్యార్థులు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## శాంతినగర్ పాఠశాల సమస్యల పరిశీలన



నేరేడుచర్ల జూలై 26 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీ లో 100 రోజుల ప్రణాళికకార్యక్రమంలో భాగంగా 55వ రోజు శనివారం మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి స్థానిక శాంతినగర్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి సమస్యలను పరిశీలించారు, 9వ వార్డులోని విద్యానగర్ ఏరియా యందు తడి చెత్త పొడి చెత్త పై ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించిడెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు, పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు, వీధి వ్యాపారులు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు , 6వ వార్డు 8వ వార్డు లో మొక్కలు నాటారు, ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘం సభ్యులు, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## అల్పాహారం పంపిణీ



నేరేడుచర్ల జూలై 26 ప్రభాతవార్త

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు శనివారం లయన్స్ క్లబ్ కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు సహకారంతో అల్పాహారం పంపిణీ చేశారు . ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద ప్రజలకు ఉపయోగపడే విధంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని, దానిలోభాగంగా నేడు ఆల్పారం పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, జోన్ చైర్మన్ లుబట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి యూసుఫ్, కె.సూరిబాబు, గుండాసత్యనారాయణ, చింతకుంట్లపూర్ణచంద్రా రెడ్డి, చిలకరాజుశీనుధూళిపాలధనుంజయనాయుడు, గంధం శావయ్య తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ విరాష్ట్ర శిక్షణ తరగుతులకు తరలివెళ్లిన నేతలు



నేరేడుచర్లజూలై 26 ప్రభాతవార్త

హైదరాబాద్ లోని ఉప్పుల్ లో నిర్వహిస్తున్న బీఆర్ ఎస్ వి రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులకు శనివారం హుజూర్ నగర్ నియోజకరవ బిఆర్ ఎస్ వి అధ్యక్షులు పల్లెపంగు నాగరాజు ఆధ్వర్యంలో వాహనాల్లో బీఆర్ఎస్ వినాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ విరాష్ట్ర నాయకులు రాపోలు నవీన్ కుమార్, నాయకులు రామ్ సైదులు, జికంల బాస్కర్, ఇంజమూరి రాజేష్, పేరుమాల్ల సతీష్, సందప్, బార్గవ చారీ, జనిగ వినయ్, సాయి, రాజశేఖర్ రెడ్డి, రాము, టోనీ, ఉన్నారు

## విద్యార్థులకు షూస్ టై బెల్ట్ ల పంపిణీ

హుజూర్ నగర్ రూరల్ , జులై 26 , ప్రభాతవార్త

బూరుగడ్డ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన యరగాని నాగరాజు షూస్, టై, బెల్ట్ ల పంపిణీ చేశారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రాథమిక , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులు కూడా ప్రైవేట్ స్కూళ్ల లో చదివే విద్యార్థుల భౌతిక రూపం ఉండాలనే ఉద్దేశ్యంతో 150 మంది విద్యార్దులకు 60 వేలు విలువ చేసే షూస్, టై ,బెల్ట్ లు అందజేసినట్లు తెలిపారు . గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్దుల బంగారు భవిష్యత్తు కోసం సౌకర్యాల కల్పనకు , పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిచనున్నట్లు నాగరాజు పేర్కొన్నారు . కార్యక్రమంలో సైదా నాయక్ , శ్రీనివాసరెడ్డి ,పద్మ, నరసింహారావు పాల్గొన్నారు.




## సెల్ టవర్ ఏర్పాటు ఆపండి

### ,, 14, 15 వార్డు ప్రజల, నాయకుల వినతి



హుజూర్‌నగర్‌టౌన్ జూలై 26 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మున్సిపాల్టీపరిధి 14, 15 వార్డులలో ఏర్పాటు చేస్తున్న ఒక ప్రైవేట్ టెలికాం కంపెనీ టవర్‌ను నిలుపుదల చేయాలని ఆ వార్డు నాయకు లు పలువురు శనివారం మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డికి కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పేద, బడుగువర్గాలు నివసించే ప్రాంతంలో జనావాసాల మధ్య సెల్‌టవర్ నిర్మించడానికి జరుగుతున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని, ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించే టవర్ నిర్మాణంకు అనుమతులు ఇవ్వవద్దని కోరారు. ఈ టవర్ నిర్మాణం అడ్డుకోవడం కోసం ఎన్నో రోజులుగా పోరాటం చేస్తు న్నామని అధికారులు స్థానిక ప్రజల అభ్యంతరాలను దృష్టిలో ఉంచుకొని పరిపాలనపరమైన అనుమతులు ఇవ్వకుండా సహకరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో నాయకులు కోలపూడి దయాకర్, దగ్గుపాటి బాబూరావు, అల్వాల నరేష్, కోలపూడి చంటి, శ్రీనాథ్, కోలపూడి కళ్యాణ్, సిగ సత్యనారాయణ, మామిడి వసంత్, కమలాకర్, కుంభం నర్సమ్మ, గోపి వెంకటమ్మ, శ్రీను, భిక్షం, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన విద్యావేత్త పటేల్ ప్రభాకర్‌రెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 26 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ ప్రాంతంలో ఇంగ్లీష్ మీడియం పాఠశాలను స్థాపించి 40 సంవత్సరాలు ఎందరో విద్యార్దులను ప్రతిభావంతులుగా, ఉన్నతోద్యోగులుగా తీర్చిదిద్దిన విద్యావేత్త పటేల్ ప్రభాకర్‌రెడ్డి అని టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి అన్నారు. శనివారం అనారోగ్యంతో మృతి చెందిన పటేల్ ప్రభాకర్‌రెడ్డి పార్ధీవదేహంపై పూలమాలలువేసి నివాళులర్పించి ఆయన మాట్లాడుతూ ఎంతో మంది కార్మిక కుటుంబాల పిల్లలకు ఫీజులు కట్టలేని స్థితిలో వారికి ఉచిత విద్యను అందించారని ఆయన మరణం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మేరెడ్డి దామోదర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, సారెడ్డి ప్రతాప్‌రెడ్డి, పెండెం శ్రీనివాస్‌గౌడ్, భూపాల్‌రెడ్డి, మదన్ గోపాల్, సీతారాములు, రంగయ్య, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్దులకు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 26 ప్రభాతవార్త

విద్యార్థులు చదువుతోపాటు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని పెరల్ ఇన్‌ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.పి.మురుగన్‌పిళ్లే, ఆర్మీ కమా ండర్ భరత్‌భూషణ్‌లు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని పెరల్ ఇన్‌ఫినిటి పాఠశాలలో విద్యార్థులకు నాయకత్వ నియామకం (ఇన్వెస్ట్‌స్టిచర్ వేడుక) నియామక కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకత్వం అంటే హోదా అని భావించకుండా బాధ్యతగా ఉండాలని అలాగే తమ దృష్టికి వచ్చిన సమస్యలను వివిధ మార్గాల ద్వారా తీర్చే విధంగా కృషి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్దులకుహెడ్ బాయ్, హెడ్ గర్ల్, హౌజ్ కెప్టెన్, వైస్ కెప్టెన్, కల్చరల్, స్పోర్ట్స్ నాయకత్వ బాధ్యతలు ఇచ్చి వారిచే ప్రతిజ్ఞ నిర్వహించారు. విద్యార్దులు ప్రదర్శించిన సంగీత, నృత్య ప్రదర్శనలు ఆహ్లాదకరంగా ఉండి పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎస్వో డి.సి.ప్రకాశ్, ఉపాధ్యాయబృందం, విద్యార్దులుపాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయం

*ఆలేరు జులై 26 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయమని బిజెపి జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, ఆలేరు మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆలేరు దొంతిరి సోమిరెడ్డి గార్డెన్స్ లో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాలకు వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని అన్నారు. రైతులకు మహిళలకు నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో రెండు ఒకటేనని ప్రజలను మోసం చేయడమే వాటి ఎజెండా అని అన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రధాని మోదీ చేస్తున్న అభివృద్ధి



పనులకు ఆకర్షితులై బిజెపి పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతిని ప్రజలకు తెలియజేయాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ భోగ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు అంకిరెడ్డి శ్రీనివాస్ శేషత్వం అమరేందర్, ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారీ కృష్ణ, కిషన్ మోర్చా రాష్ట్ర నాయకులు సత్యం, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరిండ్ల లక్ష్మి ౖ కిషన్ మోర్చా జిల్లా కార్యదర్శి జాలపు సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మాసాపేట రాజు , రవి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు అర్చన ,కార్యదర్శులు బైరి మహేందర్ కట్ట అమరేందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు వడ్డేపల్లి కిషన్ ,గడ్డం సందీప్ ,శ్యామల శ్రీకాంత్, సాయినాథ్ ,రాము, కాంద్రాజు శ్రీనివాస్, గాజుల సారయ్య ,శ్రీకాంత్ ,గాజరాజుల శంకర్ ,కృష్ణమూర్తి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గిరిబోయిన పరశురాములు నాయకులు చింతకింది నాగరాజు కోల సందీప్, శివ ,కొండి మధు జాలపు రాజిరెడ్డి, చింతకిది భాస్కర్, భరత్, కమలాకర్, సంతోష్ ,శ్రవణ్ కుమార్ ,కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి



*తుర్కపల్లి, జూలై 26 ప్రభాతవార్త*

ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని మూల స్వరూప, కోట మల్లమ్మ ఇందిరమ్మ ఇండ్ల ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని, బిస్మెట్ లెవెల్ వరకు రాగానే లక్ష రూపాయలు ఖాతాలో జమ చేస్తారని అన్నారు. గ్రామంలో 20 ఇందిరమ్మ ఇండ్లకు గాను 11 ఇండ్లు బిస్మిట్ లెవెల్ వరకు పూర్తయినట్టు తెలిపారు. మిగతా ఇండ్లు నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజనం ఏ విధంగా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఏజెన్సీ వారిని ఆదేశించారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, పంచాయతీ కార్యదర్శి బొల్లారం నరసింహ, కారోబార్ ఎరుకల స్వామి గౌడ్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## యాదగిరిగుట్ట బిజెపి పట్టణ శాఖ వినతి

*యాదగిరిగుట్ట జూలై 26 ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో కొండపైన డీఈవో భాస్కర్ శర్మ కి శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్ మాట్లాడుతూ ఇటీవల విడుదల చేసిన టెండర్లు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ పేరుతో షాపు టెండర్లు ఆహ్వానించడం న్యాయం కాదని దేవస్థానంలో ప్రభుత్వం రాజకీయాలు చేయొద్దని ఆరోపించారు. నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.దీంతోపాటు ఇటీవల సత్యనారాయణ స్వామి వారి యొక్క ప్రతిమల విషయంలో టెండర్లలో గోల్ మాల్ జరిగిందన్నారు. శాఖ అధికారుల పైన తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. కొండపైన వీఆర్వో వ్యవస్థ ను తక్షణ రద్దు చేయాలని, దర్శనాల దందాగా తయారైందన్నారు. దేవస్థానానికి దూర ప్రాంతాల నుంచి వచ్చేటువంటి భక్తులకు ద్విచక్ర వాహనాలను కొండపైకి అనుమతించాలని, అనుబంధ దేవాలయం అయిన పాత గుట్టలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, మౌలిక వసతులు కల్పించి వసతి గృహాలు ఏర్పాటు చేయాలని భక్తుల దర్శనాల సంఖ్యను పెంచే విధంగా చర్యలు తీసుకొని పాత దేవస్థానం పైన ఆధారపడిన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, తక్షణమే అక్కడ అభివృద్ధి చేయాలని లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు

## ఇద్దరికీ షోకాజ్ నోటీసులు జారీ,



*యాదగిరిగుట్ట, జూలై 26 ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిస్థితులపై ఆగ్రహం చెంది అసహనం వ్యక్తం చేశారు. సీనియర్ అసిస్టెంట్ రాజా వంశీ దీపక్ కి, ల్యాబ్ టెక్నీషియన్ సుగుణ రాజు లకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. హాజర్ రిజిస్టర్ ను పరిశీలించి విధులకు హాజరు కాని సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది రిజిస్టర్ ని పరిశీలించిన కలెక్టర్ సిబ్బంది పూర్తిగా విద్యులకు హాజరవుతున్నారా లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఓపి సంఖ్య గూర్చి అడిగారు. ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందబాటులో ఉంచుకోవాలని చెప్పారు. వానాకాలం సీజన్ సందర్భంగా డాక్టర్ లు అందరూ అందుబాటులో ఉండాలని చెప్పారు.



## ప్రజా ఉద్యమాల దిక్సూచి సుదగాని

*ఆలేరు జులై 26 ప్రభాతవార్త*



ప్రజా ఉద్యమాల దిక్సూచి కామ్రేడ్ సుదగాని ఎట్టయ్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం అన్నారు. శనివారం ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో ఆలేరు మండల ప్రజా పరిషత్ మొట్టమొదటి అధ్యక్షుడు, సిపిఎం సీనియర్ నాయకుడు కామ్రేడ్ సుదగాని ఎట్టయ్య 17వ వర్ధంతి సభను మండల కార్యదర్శి దూపటి వెంకటేశ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకుడు సుధ గాని సత్య రాజయ్య జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎట్టయ్య ఈ ప్రాంతంలో జరిగిన ప్రజా ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచారని ఈ ప్రాంతంలో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా దొరల అఘాయిత్యాలకు వ్యతిరేకంగా నిలబడి పోరాటాలు చేసిన వ్యక్తి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు , కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బోలగాని జయరాములు, పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ సిపిఎం మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్, రైతు సంఘం మండల కార్యదర్శి సూదగాని సత్యరాజయ్య,, ఎట్టయ్య, సతీమణి చంద్రకళ, సిఐటియు పట్టణ కన్వీనర్ మోరిగాడి రమేష్,గ్రామ శాఖా కార్యదర్శి కారే రాజు, మాజీ సర్పంచులు సైదాపురం నర్సయ్య, సీత శ్రీహరి, సూదగాని నర్సమ్మ,జర్నలిస్ట్ సిరిగిరి స్వామి,గడ్డమీది యాదగిరి, రైతు సంఘం నాయకులు వడ్డే మాను బాలరాజు, బుగ్గ ఏర్రయ్య, సూదగాని నరేందర్ , తాళ్లపల్లి గణేష్, చెక్క పరశురాములు, రామ చర్ల సిద్ధులు, అంగడి నగేష్, సూదగాని మల్లేశ్, అంగడి శ్రీను, కళమ్మ, లక్ష్మి ౖ, పెంటమ్మ, మణెమ్మ, బిక్షపతి, నర్సింగ్ రావు ,బాబు , తదితరులు పాల్గొన్నారు...

## యాదగిరిగుట్ట దేవస్థానం, పాతగుట్టలో ఆగస్టు 4 నుంచి పవిత్రోత్సవాలు

### కళ్యాణోత్సవం, బ్రహ్మోత్సవాలు, హోమాలు రద్దు



*యాదగిరిగుట్ట, జూలై 26 ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ౖనరసింహస్వామి వారి దేవస్థానం, అనుబంధ ఆలయమైన పాత గుట్ట లలో వచ్చే నెల ఆగస్టు 4వ తేదీ నుండి మూడు రోజులపాటు పవిత్రోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వెంకట్రావు ప్రకటనలో తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమం సందర్భంగా ఆగస్టు 5, 6వ, తేదీలలో భక్తులచే నిర్వహించే శ్రీ స్వామివారి నిత్య కళ్యాణోత్సవము, బ్రహ్మోత్సవాలు, సువర్ణ పుష్పార్చన, శ్రీ సుదర్శన నారసింహ హోమం రద్దు చేస్తున్నట్లు ఆగస్టు 7వ,తేదీ నుండి యధావిధిగా కొనసాగుతాయని ప్రకటనలో వివరించారు భక్తులు ఇట్టి విషయాన్ని గమనించాలని ఆయన తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*తుర్కపల్లి, జూలై 26 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన దాసరి బాల గురవయ్య ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబాన్ని మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి పరామర్శించి10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాంగల బాలకృష్ణ ,జూపల్లి పాండు, దాసరి గురు శ్రీశైలం, జూపల్లి రాజు, జూపల్లి ప్రభాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి

*తుర్కపల్లి, జూలై 26 ప్రభాతవార్త*

విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండల కేంద్రంలో శనివారం జరిగింది. బాధిత రైతు బిచ్చల ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే తన పాడి గేదెను మేతకు మేపడానికి వెళ్లే క్రమంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం పక్కన ఉన్న ట్రాన్స్ఫారం వద్ద ఉన్న పచ్చగడ్డిని మేస్తుండగా కరెంటు షాక్ తో పాడి గేదే అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. రోజు సుమారు 6 లీటర్లు పాలిచ్చే లక్ష రూపాయల విలువగానే పాడి గేదే మృతి చెందడంతో బాధిత కుటుంబం కన్నీటి పర్యంతమయ్యారు. తమ జీవనోపాధి దెబ్బతిందని, బాధిత కుటుంబాన్ని విద్యుత్ శాఖ అధికారులు, ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు. కరెంటు స్తంభాలు, ట్రాన్స్ఫర్మర్ ల వద్ద రక్షణ కోసం తగు చర్యలు తీసుకోవాలని కోరారు

## ఘనంగా బోనాల ఉత్సవాలు

*తుర్కపల్లి ,జూలై 26 ప్రభాతవార్త*

పడాల ముత్యాలు మెమోరియల్ హైస్కూల్లో శనివారం సాంస్కృతిక దైనందిన కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ పండుగ ఆయన బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలకు మన సంస్కృతి, సంప్రదాయాలను నేర్పించడంలో పాఠశాలలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సామాజిక స్పృహకు అవసరమవుతాయని, దీనిలో భాగంగా మనమందరం మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని అన్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

సూర్యాపేట టౌన్, జూలై 26, ప్రభాతవార్త:

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతూ పిఓడబ్ల్యు, పిడిఎస్యు ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ ఈఈ కిరణ్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ దుర్భరంగా తయారై సైడ్ కాలువలు చెత్త చెదారంతో నిండి దుర్గంధాన్ని గంధాన్ని వెదజల్లుతూ ప్రజల్ని ఇబ్బందులకు గురిచేస్తుంది అన్నారు. అదేవిధంగా గత కొన్ని నెలల నుండి దోమల మందు పిచికారి, బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడం వల్ల ఎక్కడలేని విధంగా విపరీతమైన దోమలు మరియు అంటువ్యాధులకు కారణమయ్యే వైరస్ బ్యాక్టీరియాకు నివాసాలుగా మారి సీజనల్ వ్యాధులతో పాటు వివిధ రకాల వ్యాధులు గురై సూర్యాపేట పట్టణవాసులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వర్షాలు విస్తృతంగా కురుస్తున్నందువల్ల అండర్ డ్రైనేజ్ పనులు చేస్తూ తవ్విన బజార్లను అలాగే వదిలి వేయడం వల్ల రోడ్లు అస్తవ్యస్తంగా తయారై నడిచి వెళ్లే వారికి బైక్ పై వెళ్లే వారికి ఇబ్బందిగా మారి కిందపడి ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతుంది అన్నారు. కావున మున్సిపల్



కమిషనర్ వెంటనే స్పందించి పట్టణ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి పైన పేర్కొన్న సమస్యలను లేకుండా నివారించి సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక, జిల్లా కమిటీ సభ్యులు ఐతరాజు పద్మ, కల్పన ,పద్మ , టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి గోగుల వీరబాబు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పివైఎల్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ నీ జయప్రదం చేయండి

సూర్యాపేట టౌన్, జూలై 26, ప్రభాతవార్త:

హైదరాబాద్ లోని విద్యానగర్ లో ఆదివారం రోజు జరిగే ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు కట్ట రమేష్ పిలుపునిచ్చారు. ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని లెనిన్ నగర్ లో విలేఖర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన ప్రభుత్వాలు అవి చేయకుండా గంజాయి, డ్రగ్స్ మత్తులో ముంచేత్తుతున్నాయని అన్నారు. ప్రజా ప్రభుత్వం రాగానే నిరుద్యోగ భృతి ఇస్తామని వాగ్దానం చేసిన రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని మరిచి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. ఈ సమాజ మార్పులో, అభివృద్ధిలో అగ్రభాగాన నిలబడే యువతను ఈ దేశ, రాష్ట్ర పాలకవర్గాలు విస్మరిస్తున్నాయి అని అన్నారు. యువతను పావన నవజీవన బృందావన నిర్మాతలుగా మలచాల్సిన ప్రభుత్వాలు నిరుద్యోగ యువకులుగా నిలబెడుతున్నాయు అన్నారు. దేశ జనాభాలో 40 శాతానికి పైగా ఉన్న యువతి, యువకులు అనేక సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. దురాలవాట్లు, సామాజిక రుగ్మతలు, సినిమాలు, సోషల్ మీడియా ద్వారా చెడు అలవాట్లకు యువతను బానిసలు చేస్తున్నారని అన్నారు. మద్యం, డ్రగ్స్ విచ్చలవిడిగా దొరికే నిలయాలుగా రాష్ట్రం మారుతున్న నియంత్రణ లేదు అన్నారు. శాస్త్రీయ అవగాహన స్థానంలో ఉన్మాదాన్ని పెంచి పాలకవర్గాలు యువత మధ్య విద్వేషాన్ని రెచ్చగొడుతున్నారని అన్నారు. ఈ



తరుణంలో ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్రవ్యాప్తంగా యువతను ఐక్యం చేసి పోరాడుతున్నది తెలిపారు. పాలకుల దుర్మార్గ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తూ, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి దశల వారి పోరాటాలు నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ప్రజలకు విద్య, వైద్యం ఉచితంగా అందించాలని యువతను కూడగట్టి పోరాడుతున్నది అన్నారు. ఈ సందర్భంగా మరోసారి ఉద్యమ కార్యచరణ, నిర్మాణం కోసం నేను (ఆదివారం) హైదరాబాద్ విద్యానగర్ లోని మార్క్స్ భవన్లో జరిగే ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ లో యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ నాయకులు పిడమర్తి అర్జున్, బయ్యా గణేష్, పాల్వాయి ప్రవీణ్, గోగుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని ఆదరించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు

రామన్నపేట, జూలై 26 ప్రభాతవార్త

జరగబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీని ఆదరించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి తెలిపారు. శనివారం పార్టీ మండల కార్యాలయంలో మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నదని, క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే రైతులకు రుణమాఫీ జరగకపోగా రైతుబంధు పూర్తిగా అమలు చేయలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇస్తామన్న 42!! రిజర్వేషన్లు అమలు చేయకపోవడంతో ఆ వర్గాలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అలాగే అర్హులైన పేదలకు ఇండ్లు ఇవ్వకుండా కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇస్తూ పేద వర్గాలను మోసం చేస్తుందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం మాత్రమే సంక్షేమ పథకాలలో గాని పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని, ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం చిత్తశుద్ధితోటి పనిచేస్తూ గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం అందించే ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని అందించేలాగా కార్యకర్తలు కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలని ప్రతి గడపగడపకి తిరుగుతూ ప్రజలకు వివరిస్తామని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు వారిపై పోరాటం సాగిస్తామని హెచ్చరించారు. మండలంలో ఉన్న 15 ఎంపీటీసీ స్థానాలకు, ఒక జడ్పిటిసి స్థానానికి బిజెపి అభ్యర్థులు పోటీచేసి గెలుపును కైవసం చేసుకోబోతున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఇన్చార్జి నగరికంటి మొగులయ్య, జిల్లా కార్యదర్శి ఎన్నికల ఇంచార్జ్ తాటిపాముల శివకృష్ణ ,బిజెపి నాయకులు జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లపు దుర్గయ్య ,యువమోర్చా జిల్లా కార్యదర్శి అక్కినపల్లి సైదులు, మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్, ఉపాధ్యక్షులు బట్టే రమేష్ ,కార్యదర్శులు గండిబోయిన మధు ,బందెల సంజీవ, బిజెపి నాయకులు శానకొండ మల్లికార్జున చారి, బెల్లి లింగస్వామి, జిల్లా లక్ష్మీ నారాయణ, బండమీది సుధాకర్, గోపగోని అశోక్, మచ్చ మహేష్, బోయపల్లి ప్రవీణ్ ,ఐలాపురం అశోక్, వీరమల్ల వీరేష్, బాషకారుల నరేందర్ రెడ్డి ,బి రాజు, గండికోట శ్రీనివాస్, బి వెంకటేష్, బోనగిరి వెంకటేశం, ఏ నూతనల సురేష్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట



వార్త

# యూరియా, డి ఏ పి కి కొరత లేదు

సూర్యాపేట జూలై 26 ప్రభాతవార్త :



యూరియా, డి ఏ పి కి జిల్లాలో కొరత లేదని సరిపోను నిల్వలు ఉన్నాయనిఉమ్మడి నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి అనిత రామచంద్రన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి సూర్యాపేట పట్టణంలోని మార్కెట్ లోని రుక్మధార్ ఎరువుల దుకాణంను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ దుకాణదారులు ఎం ఆర్ పి ధరలకే ఎరువులు విక్రయించాలని ఆదేశించారు. ఈ పాస్ మిషన్ ద్వారా నిల్వలు పరిశీలించారు. రైతులు ఏ రకం విత్తనాలు కొనుగోలు చేశారని యజమానిని అడగగా సన్నరకం ఎక్కువ కొనుగోలు చేసారని తెలిపారు. షాప్ లో ఉన్న యూరియా, డి ఎ పి నిలువలు పరిశీలించారు. ఎడ్లవెల్లి గ్రామానికి చెందిన బాను అను రైతుని మీకు ఎన్ని ఎకరాలు ఉంది, ఏ పంట వేశారు, ఎకరానికి ఎంత యూరియా ఉపయోగిస్తున్నారు అని అడిగగా 3 ఎకరాల వరి పంటకి కి 6 యూరియా బస్తాలు ఉపయోగిస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సందీప్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

మోతె .. జూలై 26 ప్రభాత వార్త



..వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా ఇమ్యునైజషన్ అధికారి డాక్టర్ కోటిరత్నం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని , వైద్య సేవల కోసం వచ్చే ప్రజలకి సకాలంలో మెరుగైన వైద్యం అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మ, ఫార్మసిస్ట్ విజయశ్రీ, స్టాఫ్ నర్స్ లు శ్రీదేవి, సుకన్య, ఎల్ టి నిర్మల, ఆయుష్ కవిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై ,బెల్ట్, ఐడి కార్డులు పంపిణీ చేయడం అభినందనీయం.

.మోతె.. జూలై 26 ప్రభాత వార్త..

విద్యార్థులకు ఉచితంగా టై, బెల్టు ఐడి కార్డులు పంపిణీ చేయడం అభినందనీయమని మండల విద్యాధికారి కే గోపాల్ రావు అన్నారు. శనివారం మండలంలోని కూడలి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం సహకారంతో తయారు చేయించిన టై, బెల్ట్ ,ఐడి కార్డులను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరన్న ,ఉపాధ్యాయులు దేవానంద్ ,నాగయ్య, వీరారెడ్డి సైదులు, తదితరులు పాల్గొన్నారు



# రోడ్డుపై వరి నాటు వేసి నిరసన వ్యక్తం చేసిన బి ఆర్ఎస్ నాయకులు

మోత్కూర్ జులై 26 ప్రభాతవార్త

మోత్కూరు రాజన్న గూడెం ప్రధాన రోడ్డుపై అసంపూర్తిగా వదిలేసిన రోడ్లను పూర్తి చేయాలని బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుపై వరి నాట్లు వేసి శనివారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు పున్నబోయిన రమేష్ మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ శ్రీను మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఐదు కోట్ల 80 లక్షల నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడం జరిగిందని ఈ ప్రభుత్వం వచ్చాక అదే రోడ్డును స్థానిక ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి 18 నెలలు గడుస్తున్న నిర్మాణం అతీగతి లేకుండా పోయిందని విమర్శించారు. నిత్యం వందనాల వాహనాలు వేల ప్రయాణికులతో నడుస్తుంటాయని ప్రయాణికులు వాహనాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి త్వరితగదన పనులు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన



కార్యదర్శి గజ్జి మల్లేష్, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, సీనియర్ నాయకులు మంచె గోవర్ధన్, పురుగుల మల్లయ్య, యువజన నాయకులు కూరెళ్ళ పరమేష్, మొరిగల శ్రీను, చొల్లేటి నరేష్, తీళీళీ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జిట్ట సాయికుమార్, నాయకులు నకిరేకంటి శ్రీను, అన్నందాసు విద్యాసాగర్, అమరేందర్, చేతరాశి వెంకన్న, కూరెళ్ళ రమేష్, బందేల శ్రీను, ట్టీ యూసఫ్, అన్నందాసు మచ్చగిరి, కడియం స్వామి, భాషబోయిన భిక్షం, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## లియాకత్ అలీ మృతి పట్ల సంతాపం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 26



నార్కెట్పల్లి పట్టణానికి చెందిన లియాకత్ అలీ శనివారం అకాల మరణం చెందారు. మండల మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. నివాళులు అర్పించిన వారిలో సర్వర్ అలీ, మేడబోయిన రాంబాబు, ముక్కెర మహేష్, లింగాల రమేష్, అఫ్రోజ్ బాయ్, షమీర్ భాయ్, మతిన్ అలీ ,అంజాద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 26



నార్కెట్‌పల్లి పట్టణనికి చెందిన లియాకత్ అలీ అలియాస్ లాకాత్ భాయ్ (మామ) శనివారం అకాల మరణం చెందారు. మాజి సర్పంచ్ పుల్లెంల అచ్చాలు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి వారికి శ్రాంద్దాజలి ఘటించి వారి కుటుంబసభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నార్కెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ ,బోడ శంకర్, మాజీ వార్డు సభ్యులు ఎండి అజిజ్, మైనార్టీ సీనియర్ నాయకులు ఎస్‌కె సమ్మద్, సర్వర్ అలీ, జిల్లా చిన్న, అఫ్రోజ్, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆండాళ్ అమ్మవారికి అభిషేకములు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 26

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో సోమవారం 28వ తేదీన గోదాదేవి (ఆండాళ్) అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా ఆలయంలో ఉదయం 8 గంటలకు అభిషేక కార్యక్రమం ఆలయ అర్చకుల వేదమంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించబడుతందని ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మకృపకు పాత్రులు కావాలని కోరారు. అనంతరం తీర్థ ప్రసాద గోష్టి కలదు. అమ్మవారి అభిషేకానికి భక్తులు ఆర్థికంగా హార్థికంగా సహకరించాలని, మరిన్ని వివరాలకు ఫోన్ నెం.8978919500,9949034526 లపై సంప్రదించాలని చైర్మన్ , కమిటి సభ్యులు కోరారు.

## పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 26



పట్టణంలోని నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టాలని సంకల్పం చేసి దాతల సహకారంతో ఆ కార్యక్రమాన్ని ముందుకు నడుపుతున్న మనం స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు దైద నాగరాజు చేస్తున్న కార్యక్రమానికి మద్దతుగా ఎంతో మంది ముందుకు వచ్చి తమ దాతృత్వాన్ని తెలుపుతూ ముందుకు వస్తున్నారు. శనివారం ఎల్ బి నగర్ వాస్తవ్యులు కురుపాటి యాదగిరి కవిత కూతురు కురుపాటి సునైన (సోను ) పుట్టినరోజున నిరుపేదలకు నిస్సహాయులకు, బాటసారులకు, బిక్షాటన చేసే వారికీ 100మందికి అన్నదానం చేయడం జరిగింది. వర్షం కురుస్తున్న కాని మనం స్వచ్ఛంద సంస్థ అన్నదానం ఆపకుండా అభగ్యుల ఆకలి తీర్చుస్తున్న ఈ సంస్థ ని అభినందించారు. వీరి సంకల్పం గొప్పది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధైదా క్రిష్ణ ప్రియా, కురుపాటి మణికంత్, కురుపాటి అష్మిత తదితరులు పాల్గొన్నారు.

## 29న తెలంగాణ విద్యా కమిషన్ ఎంజియూ సందర్శనం.

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 26

తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి రిటైర్డ్ ఐఏఎస్ ,కమిషన్ సభ్యులు ఆచార్య పిఎల్ విశ్వేశ్వరరావు, డా॥చారకొండ వెంకటేష్, శ్రీమతి కె జోష్ణ శివారెడ్డిలు మహాత్మా గాంధి విశ్వవిద్యాలయాన్ని ఈ నెల 29న సందర్శించనున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి తెలిపారు. ఉదయం 10:30 నుండి సెమినార్ హాల్ వేదికగా విశ్వవిద్యాలయ భాగస్వాములతో విద్యాంశాలపై చర్చించనున్నారు. ఉదయం ఉప కులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ తొలి ప్రసంగంతో మొదలై, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రిన్సిపాల్‌లు, అధికారులు, అఫీలేటెడ్ కళాశాల యాజమాన్యాలు, కాంట్రాక్టర్ అధ్యాపకులు, పార్ట్ టైం అధ్యాపకులు, ఔట్సోర్సింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులు, జర్నలిస్టులు, విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రజా సంఘాలు, విద్యావేత్తలతో విద్యా కమిషన్ బృందం ముచ్చటించనున్నారు. విద్యా సంబంధిత అంశాల చర్చ ద్వారా నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశంతో నిర్వహించనున్న కార్యక్రమానికి సూచనలు సలహాలతో భాగస్వాములు హాజరు కావచ్చునని రిజిస్ట్రార్ తెలిపారు.

## మండల అర్చకునికి ఇంటర్‌నేషనల్ అవార్డు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 26

నార్కట్‌పల్లి మండలం మాండ్ర శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం అర్చకులు ఉత్తరపల్లి నరసింహచార్యులకు అంతర్జాతీయ తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అందించే అంతర్జాతీయ స్థాయిలో ఆధ్యాత్మికతలో అర్చక పౌరోహిత్యంలో ఎక్సలెంట్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ అవార్డులను కర్ణాటక రాష్ట్రంబెంగూర్ లో మెజిస్టిట్ మాహా వీరు హోటల్ వసిస్క బెంకూటి హల్ లో ప్రాధానం చేస్తున్నాట్లుగా ఆ సంస్థ అధ్యక్షులు డా॥మాచవరం గౌరి శంకర్ తెలియజేశారు.




## స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి

భువనగిరి రూరల్ జూలై 26 ప్రభాతవార్త



:త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ పిలుపునిచ్చారు. భువనగిరి పట్టణంలో కేంద్రంలోని ఎంఎస్ఆర్ గార్డెన్లో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చీరిక సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాలలో ఆయన హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. బిజెపి అధిక స్థానంలో విజయం సాధించేలా గ్రామస్థాయి నుండి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేస్తూ వార్డ్ మెంబరు, సర్పంచులు, ఎంపీటీసీలుగా అధిక సంఖ్యలో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలం ఇంచార్జ్ జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బబ్బులు సురేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శిలు నాగు వినోద్ కుమార్, మాటూరు అనిల్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు క్యాసాని శ్రీనివాస్ యాదవ్, వడ్డబోయిన వెంకటేష్, మట్ట ఆంజనేయులు, నల్ల మాస్ శేఖర్, బుగ్గ దేవేందర్, భూక్యా నరేష్ నాయక్, బూరుగు మణికంఠ, బూతు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార పాకెట్ల పంపిణీ

త్రిపురారం ప్రభాత వార్త.



క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మందులతో పాటు వారికి అవసరమైన పోషక విలువలతో కూడిన బలవర్ధకమైన పోషకాహారాన్ని అందించాలని మండల పశువైద్యాధికారి మాలోతు సంజయ్ అన్నారు. శనివారం మండల పరిధిలో గల క్షయ వ్యాధి గ్రస్తులకు పోషకాహారానికి సంబంధించిన రెండు నెలలకవసరమైన న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికంలో ఉన్న వ్యాధిగ్రస్తులు ఉచిత మందులు వినియోగంతో పాటు వ్యాధి త్వరగా నయమయ్యేందుకు ఈ న్యూట్రిషన్ కిట్లు ఎంతో దోహ ధపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య సూపర్వైజర్ కమలమ్మ, క్షయ నోడల్ అధికారి పుట్ట గోపాల్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ లెల్లెందుల నళిని కాంత్, సిబ్బంది భవాని, శాంతి తదితరులున్నారు.
.

# రేషన్ కార్డుల పంపిణి నిరంతర ప్రక్రియ

*తిరుమలగిరి జూలై 26 ప్రభాతవార్త.*



రేషన్ కార్డుల పంపిణి నిరంతర ప్రక్రియ అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. శనివారం తిరుమలగిరి మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ జరిగిన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని లబ్ది దారులకు రేషన్ కార్డులు పంపిణి చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఇటీవల తిరుమలగిరి మండలకేంద్రంలో జరిగిన సీఎం బహిరంగ సభను మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలలో సీఎం, మంత్రులు మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500 రూ.లకు గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, లాంటి పథకాలు మహిళలకు అవకాశం కల్పిస్తున్నారని అన్నారు. హుజూర్ నగర్ లో పేదలకు సన్నబియ్యం పంపిణి కార్యక్రమం నిర్వహించారాని, ఆ సన్నబియ్యం పంపిణి కి గుర్తింపు పత్రం రేషన్ కార్డులు ఉండాలని తుంగతుర్తి నియోజకవర్గం లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీద రేషన్ కార్డుల పంపిణి ప్రారంభోత్సవం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి, మంత్రులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అనంతరం సీఎంఆర్ చెక్కుల పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్, పిఎసిఎసి చైర్మన్ పాలేపు చెంద్రశేఖర్, ఎంపీడీఓ లాజర్, డిటి జాన్ మహ్మద్, సివిల్ సప్లై ఆర్ ఐ శ్రీకాంత్, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మానవ మనుగడకు మొక్కలే ఆధారం

*.మోతె.. జూలై 26 ప్రభాత వార్త..*



వాతావరణ కాలుష్యంతో మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్న ప్రస్తుత తరుణంలో మొక్కలు విరివిగా పెంచడమే ఆధారమని, ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా నాటి వాటిని సంరక్షి ంచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్ .పరమేష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని రాయి పహాడ్ ప్రాథమిక పాఠశాలలో హరితహారం కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలు నాటి వాటిని సంరక్షి ంచాలని సూచించారు.

## వైద్య రంగానికి పెద్దపీట

*మద్దిరాల/జులై 26:ప్రభాతవార్త:*

వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు శనివారం మండల కేంద్రంలోని 1 కోటి 43 లక్షలు మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రనిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్య రంగంలో అనేక మార్పులు తీసుకొచ్చే వైద్య రంగబలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కాల అవిల మల్లు యాదవ్ వివేక్ రెడ్డి ఎల్ అశోక్ రెడ్డి వల్లపూ రమేష్ పచ్చిపాల సుమతి వెంకన్న చామకురి శ్రీనివాస్ వాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కొమ్ము వెంకన్న కొమ్ము అంజయ్య తాసిల్దార్ ఆహేశా పర్వీన్ ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మాచిరెడ్డిపల్లి గ్రామవాసికి వృక్షశాస్త్రంలో డాక్టరేట్

*నాగారం జూలై 26 ప్రభాత వార్త*

నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామ వాసి చిప్పలపెల్లి సోమశేఖర్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి వృక్షశాస్త్రం లో డాక్టరేట్ పొందారు. చిన్నతనంలోనే తండ్రి నీ కోల్పోయి పేదరికాన్ని ఎదుర్కొంటు పరిస్థితులు ఎన్ని అడ్డంకులు సృష్టించిన వాటిని తట్టుకొని పట్టుదలతో చదివి డాక్టరేట్ ను అందుకున్నాడు. చదువు తో పాటు విద్యార్థి ఉద్యమ నాయకుడుగా పోరాటం చేస్తూ సమాజాన్ని మేల్కొలిపే బాధ్యతను తన భుజాలపై మోస్తూ తన కుటుంబ బాధ్యతలను ఏనాడు విస్మరించలేదు. వందేళ్ళ చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీలో వృక్షశాస్త్రం లో పరిశోధనలు పూర్తి చేసి అవార్డు పొందడం తో ఆయనను పలువురు గ్రామస్తులు బంధుమిత్రులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## సి ఎం ఆర్ ఎఫ్ చెక్కు అందజేత

*నాగారం జూలై 26 ప్రభాత వార్త*

నాగారం మండల పరిధిలోని శాంతి నగర్ గ్రామానికి చెందిన లింగాల పద్మ కు సిఎం సహాయ నిధి నుండి మంజూరైన 16000 వేల రూపాయల చెక్కు ను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ యాకూబ్ వలి శాంతినగర్ గ్రామ శాఖ అధ్యక్షులు పొదిల లింగయ్య మండల మైనార్టీ సెల్ అధ్యకులు షేక్ సైదులు (బద్రి) చిప్పలపల్లి శేఖర్ షేక్ బడేసాబ్ షేక్ అక్బర్ పాషా అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల సౌకర్యాలను ఉపయోగించుకోవాలి

*మేళ్లచెరువు జూలై 26 ప్రభాతవార్త*



స్థానిక మండల విద్యాకార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్నిగ్రామాల ప్రజలు, విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో గల అనేక రాయితీలు, అనేక సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం, ఉచిత పుస్తకములు, ఉచిత స్కూల్‌డ్రస్‌లు, ఇంగ్లీష్ మీడియం డిజిటల్ క్లాసుల బోధన ఇంకా అనేక సౌకర్యాలను ఉపయోగించుకోవాలని, చిన్నారులందరినీ అంగన్‌వాడీలలో, విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, అనేక సదుపాయాలు ఉపయోగించుకోవాలని కోరారు. జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల మేళ్లచెరువులో విద్యార్థు ల సంఖ్య 163, కందిబండ 56, రేవూరు 60, రామాపురం 212, కస్తూరిబా 209 మంది, ప్రాథమికోన్నత పాఠశాల వెంకట రామాపురం 47, వేపల మాదారం 57, వెల్లటూరు 24, హేమ్లతండా 128, ప్రాథమిక పాఠశాల మేళ్లచెరువులో 82, హరిజనవాడ 63, ఉర్దుపాఠశాల 12, ఎర్రగట్టుతండా 18, క్రిందితండ 23, గాంధీనగర్ తండ 4, కందిబండ 45, నల్లబండగూడెం 11, రేవూరు 44, హరిజనవాడ రేవూరు 4, రామాపురం 74, హరిజనవాడ రామాపురం పాఠశాల 37, యతిరాజపురంతండా 18, దుబ్బతండా 3, మంగలికుంటతండా 4 మొత్తం 24 పాఠశాలల్లో 1398 మంది విద్యార్డులు ఉన్నారని తెలిపారు. గత సంవత్సరంలో 1315మంది ఉన్నారని అన్నారు. విద్యార్డుల సంఖ్య పెరిగేందుకు మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, ప్రజలు శ్రద్ధ తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## నీటి సంపులో పడి యువకుడు మృతి

*వలిగొండ జులై 26 ప్రభాతవార్త:*



మండలంలోని జాలుగాలువ గ్రామ సమీపంలోని దివిస్ లేబరేటరీస్ వాటర్ ప్లాంట్ కాంట్రాక్టు ఉద్యోగి కనికంటి వీరేంద్ర చౌదరి(27) ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి మృతి చెందిన సంఘటన ఈనెల 25న మృతిచెందగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మృతుడు గుంటూరు జిల్లా కానుగు మాని మండలం బొడ్డుపాలెం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతుని తండ్రి కనికంటి శ్రీనివాస్ రావు స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేయగా ఎస్సై యుగంధర్ గౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## గ్రామపంచాయతీ భవన కార్యాలయానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.

*తిరుమలగిరి జూలై 26 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండలంలోని జలాల్ పురం గ్రామం లో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు శనివారం నాడు శంకుస్థాపన చేశారు. ఈ భవనము ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో నిర్మాణం చేపడుతున్నారని దీని నిర్మాణానికి 20 లక్షల రూపాయలు ఖర్చవుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీమతి ఎల్సోజు చామంతి నరేష్ ,ఎంపీడీఓ లాజర్ , స్థల ధాత కేతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి పిఆర్ అండ్ ఆర్ డి డి ఈ బాబుంావు ఏ ఈ సిహెచ్.మహేష్ గారు, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ కె మహేష్ ,పంచాయతీ కార్యదర్శి ఎం . రాధిక, మండల పార్టీ జమ్మిలాల్ అబ్బాస్ రామోజీ సుధాకర్ వీరశేఖరయ్య మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.

*తిరుమలగిరి జూలై 26 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండల పరిధిలో రాఘవాపురం గ్రామపంచాయతీ నూతన భవనాన్ని శనివారం నాడు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ ఎంపీడీవో లాజర్ స్థలదాత కేతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి పి ఆర్ ఏ ఈ బాబురావు మహేష్ ఆర్డబ్ల్యూఎస్ కె మహేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంకర్ జనార్ధన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జమిలాల్ అబ్బాస్ రామోజీ సుధాకర్ వీరశేఖరయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ సూర్యాపేట మండల కార్యవర్గ సమావేశం

*సూర్యాపేట టౌన్, జూలై 26, ప్రభాతవార్త:*

పట్టణ కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు అలుగుబెల్లి సైదిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ స్థానిక సంస్థల ఎన్నికల మండల ఇంచార్జ్ !! జిల్లా అధికార ప్రతినిధి పల్స మల్సూర్ గౌడ్ లు హాజరయ్యి మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సూర్యాపేట మండలంలో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించేలా పనిచేయాలన్నారు... 6 గ్యారంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయడంలో విఫలమైంది... రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత కొద్దిమంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి అందరికీ రుణమాఫీ చేసాం అని ప్రగల్బాలు పలుకుతున్నారు అని అన్నారు, ప్రజలు ఒకసారి టిఆర్ఎస్ పార్టీని చూశారు. మరోసారి కాంగ్రెస్ పార్టీని చూశారు.. నేడు ప్రజలందరూ కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉప్పు శ్రీనివాస్, ఆత్మకూరు మండల అధ్యక్షులు సంధ్యల సైదులు, జిల్లా నాయకులు వెన్న శశిధర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు మొండికత్తి శివాజీ, జ్యోతుల యుగేందర్ మరియు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు..



## స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

*బీబీనగర్, జూలై 26 ప్రభాతవార్త:*

రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని వంగేటి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం మండల అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన స్థానిక సంస్థల కార్యశాలలో సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగరడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు. బిజెపి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. స్థానిక ఎన్నికల్లో వార్డు సభ్యులు, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటిసి, జిల్లా పరిషత్ చైర్మన్ పదవులను కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, బీజేవైఎం రాష్ట్ర యువ మోర్చా ఉపాధ్యక్షుడు అంబటి తరుణ్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయపల్లి గోపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ ఇంజమూరి ప్రభాకర్, మాజీ మండల అధ్యక్షులు జంగారెడ్డి, సీనియర్ నాయకులు కొలన్ లక్ష్మారెడ్డి, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు జిల్లా కార్యదర్శి పసలాది రామచంర్, బీబీనగర్ మండల బిజెపి ఉపాధ్యక్షులు



శ్రీధర్ రెడ్డి, బాలునాయక్, ఐలయ్య, మండల బిజెపి ప్రధాన కార్యదర్శిలు కాసుల శ్రీకాంత్ గౌడ్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మండల కార్యదర్శిలు మోటె మహేష్, రేణుక, మండల కోశాధికారి పాదం గణేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గాదె లింగారెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు బిట్ల రవి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు బూస్ పాక మల్లేష్ గారు అడ్వకేట్ జగన్మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు పొట్ట నవీన్, దేవరూప్పుల శ్రీధర్, కడెం పాండు, మగ్దూంపల్లి గ్రామం పాల డైరీ చైర్మన్ జిట్టా మధుసూదన్ రెడ్డి, బుచ్చా నాయక్ తంతరపల్లి అమర్, మహిళా నాయకురాలు మమత, బిజెపి మండల కార్యవర్గ సభ్యులు భూత్ అధ్యక్షులు బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ఘనంగా శ్రావణ తొలి శనివారం వ్రతములు, అభిషేకములు, అర్చనలు

*మేళ్లచెరువు జూలై 26 ప్రభాతవార్త*



స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకృష్ణ ఆలయంలో, శ్రీకోదండ రామాలయంలో, మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రావణమాసం తొలి శనివారం సందర్భంగా శ్రీసత్యనారాయణస్వామి వ్రతములు, పంచామృత అభిషేకములు, సహస్ర నామఅర్చనలు, పారాయణములు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, పల్లకీ సేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు, అనేక పూజా కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమాం -చార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చదువుతోనే ఉన్నత శిఖరాలను సాధించవచ్చు

*నార్కట్‌పల్లి ,ప్రభాతవార్త జులై 26*



జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలంటే బాగా చదువుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. చదువుతోపాటు క్రీడలు,స్విమ్మింగ్ ,రన్నింగ్ వంటి అంశాలపై దృష్టి సారించాలని అన్నారు. శనివారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తో కలిసి నల్గొండ జిల్లా ,నార్కెట్పల్లి లోని మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ కళాశాలను సందర్శించారు. ముందుగా కళాశాలలో విద్యార్థుల సంఖ్య, మౌలిక వసతులు, విద్య, భోజనం తదితర అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. చదువుతోపాటు, విద్యార్థులకు క్రీడలు అవసరమని, అంతేకాక రన్నింగ్, స్విమ్మింగ్ అన్నింటిలో ప్రవేశం ఉండాలని,



అప్పుడే సంపూర్ణ మూర్తిమత్వాన్ని సాధిస్తారని చెప్పారు. కష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత స్థానంలో ఉంటారని , అందువల్ల చదువు పైన దృష్టి సారించాలని, చెడు అలవాట్లకు లోను కావద్దని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని, లక్ష్యసాధనకు ప్రణాళికతో పాటు, గొప్ప వారిని ఆదర్శంగా తీసుకోవాలని, కష్టపడి పని చేయడం, లక్ష్యసాధన పైనే దృష్టి సారించడం వంటివి చేయాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కావద్దని, ప్రత్యేకించి డ్రగ్స్, మద్యం, సిగరెట్ తదితర వాటి జోలికి వెళ్ళవద్దని అన్నారు. చెడు అలవాట్ల కారణంగా కేసు నమోదైతే దాన్నుంచి బయటపడడం కష్టమని, భవిష్యత్తులో ఏదైనా ఉద్యోగం సాధించినప్పుడు పోలీసు ద్వారా చేసే వెరిఫికేషన్ సమయంలో ఇవన్నీ అడ్డు వస్తాయని, అందువల్ల ఎట్టి పరిస్థితులలో చెడు వైపు వెళ్ళవద్దని అన్నారు. ఒకసారి చేసే చిన్న తప్పు జీవితాంతం వెంటాడుతుందని, దానికి శిక్ష అనుభవించాల్సి వస్తుందని చెప్పారు. బాగా చదువుకునేందుకు జిల్లా యంత్రాంగం తరుపున ఎలాంటి చేయూత కావాలన్నా అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, తహసిల్దార్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అసౌకర్యం కలిగితే నాకు కాల్ చేయండి

### ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్



*మిర్యాలగూడ. జూలై 26 ప్రభాతవార్త*

అసౌకర్యం కలిగితే నాకు కాల్ చేయండని మిర్యాలగూడ ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్ హాస్టల్ విద్యార్థులకు భరోసా ఇచ్చారు. శనివారం మిర్యాలగూడ మండలం దుబ్బ తండలో నిర్వహిస్తున్న మాడుగులపల్లి కస్తూరి బా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే హాస్టల్ పరిసరాలను ఫుడ్ మెనూ పరిశీలించి మోలిక సదుపాయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గత విద్యా సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు .. విద్యార్థులకు ఎలాంటి అవసరం ఉన్నా నన్ను సంప్రదించండని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిని సునీత ఉన్నారు.

# పండగ చేస్కో


*చిట్యాల రూరల్, జులై 26, ప్రభాతవార్త :*

పండగలు మెండుగా ఉండే శ్రావణ మాసం ఈనెల 25 నుంచి ప్రారంభం అయింది. ఈమాసంలో ప్రతి ఇంట్లో వరుసగా పండగలు, వ్రతాలు, నోములు, ముత్తయిదువుల కోలాహలం.. ఇలా ఆధ్యాత్మిక శోభపరిమళిస్తుంది. ఓ వైపు వర్షాలు కురిసి పచ్చని పంటలతో భూమి పులకరిస్తుంటే.. మరో వైపు ఇళ్లలోనూ పండగ కళ ఉట్టిపడుతుంది. వర్షాకాలంలో వచ్చే ఈ శ్రావణ మాసం ఆధ్యాత్మికంగానే కాకుండా శాస్త్రీయంగానూ అర్థముంది. ఈ నెల 25 నుంచి మాసం ప్రారంభమై ఆగస్టు 23న ముగుస్తుంది. శ్రావణ మాస వ్రతాలు ఉపవాసాల్లో శాస్త్రీయత దాగి ఉంది. సాధారణంగా ఈ నెలంతా ప్రజలు మద్యమాంసాలకు దూరంగా ఉంటారు. వర్షాకాలంలో అంటు వ్యాధులు వ్యాపించేందుకు ఆస్కారం ఉండటంతో వీటికి దూరంగా ఉండడం కూడా ఆరోగ్యానికి మంచిది. శ్రావణ మంగళవారాల్లో మంగళ గౌరీ వ్రతాలు, శుక్రవారం నోముల పేరుతో కొత్తగా పెళ్లయిన వధువులకు చుట్టుపక్కల వారితో పరిచయాలు ఏర్పడి కలుపుగోలుతనం అలవడుతుంది. ఈనెల 29న నాగ పంచమిఈ మాసంలో మొదటగా వచ్చేది నాగ పంచమి. ఆరోజున మహిళలు ఆలయాలకు వెళ్లి నాగదేవతకు పూజలు చేసి పుట్టలున్న చోటుకు వెళ్లి పాలు, పండ్లు సమర్పిస్తారు. ఆగస్టు 8న వరలక్ష్మి ్మ వ్రతంశ్రావణంలో అన్ని శుక్రవారాలు లక్ష్మీ ్మదేవికి ప్రీతిపాత్రమే అయినప్పటికీ వరలక్ష్మి ్మ శుక్రవారం ఎంతో ప్రత్యేకమైనది. మహిళలకు అత్యంత ప్రీతికరమైన వరలక్ష్మీ ్మ వ్రతం ఆగస్టు 8వ తేదీ చతుర్దశి రోజున వస్తుంది. ఆరోజున మహిళలు ఇంటిని అలంకరించి లక్ష్మీ ్మదేవిని కొలుస్తారు. వారివారి ఇళ్లలో వ్రతాన్ని చేసుకుంటారు. ఒకరి ఇంటికి ఒకరిని పిలుచుకుని పసుపు కుంకుమలతో వాయనాలు ఇచ్చుకుంటారు. ప్రతి మహిళ తన ఇంటికి ఐదుగురిని పిలిచి వాయనాలు ఇవ్వడం సంప్రదాయం. అమ్మవారికి ఉడక పెట్టిన శనగలు, పాయసం వంటివి ప్రసాదంగా ఇస్తారు. ఆగస్టు 9న అన్నా చెల్లెళ్ల వేడుక.. రాఖీఅన్నా చెల్లెళ్ల మధ్య ఆప్యాయత, అనురాగాలను పెంచే రాఖీ పండగ ఆగస్టు 9వ తేదీ శనివారం వస్తుంది. సోదరి తనకు రక్షగా ఉండమని కోరుతూ సోదరుడికి రాఖీ కడుతుంది. సోదరుని నోరు తీపి చేస్తుంది. ప్రతిఫలంగా సోదరుడు బహుమతి ఇస్తాడు.. సుదూరంగా ఉన్నా తమ మధ్య బంధం అలాగే ఉందని చాటుతూ కొరియర్ ద్వారా రాఖీలు పంపి వేడుక చేసుకుంటున్నారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం, పార్సీ నూతన సంవత్సరంఆగస్టు15న స్వాతంత్ర్య దినోత్సవం. దేశానికి స్వాతంత్రం సిద్ధించి 78 ఏళ్లు అవుతుంది. దేశాన్ని విముక్తి చేసేందుకు ప్రాణత్యాగాలు చేసిన స్వాతంత్ర్య యోధులను స్మరించుకునే పవిత్ర దినం. ప్రతి ఏడాది జాతీయ పండుగగా జరుపుకుంటూ, దేశభక్తిని చాటి చెప్పే రోజు ఇది. అదేవిధంగా మైనార్టీలుగా ఉన్న పార్సీలకు ప్రత్యేక రోజు ఆగస్టు 15వ తేదీ. దీనిని పార్సీ నూతన సంవత్సరంగా పిలుస్తారు. ఇస్లాం మతానికి ఉన్నట్లే వీరికి ఒక ప్రత్యేక కాలమానిని ఉంది. శ్రావణ సప్తమి రోజున వచ్చే ఈ రోజును పార్సీలు వేడుకగా చేసుకుంటారు. కొత్తబట్టలు ధరించి, ఒకరికొకరు మిఠాయిలు పంచుకుని శుభాకాంక్షలు చెప్పుకుంటారు. ఆగస్టు 16న పిల్లలకు ఇష్టమైన కృష్ణాష్టమి కులమత బేదం లేకుండా ఇప్పుడు చిన్న పిల్లలకు కృష్ణుని వేషం వేసి తల్లిదండ్రులు మురిసిపోతున్నారు. మార్కెట్లో కూడా కృష్ణుని వేషానికి సంబందించిన అలంకార వస్తువులు అమ్ముతున్నారు. ఆగస్ట్ 16వ తేదీన వచ్చే అష్టమి రోజు పండగ చేసుకుంటారు. ఇదే రోజు వీధుల్లో ఉట్టి కొట్టే వేడుకలు అంబరాన్ని తాకుతాయి. ముత్యాలమ్మ, కంఠమహేశ్వరస్వామి బోనాలు చిట్యాల మండలం వ్యాప్తంగా శ్రావణం మాసంలో ముత్యాలమ్మ, కంఠమహేశ్వర స్వామికి బోనాలు చేస్తారు. ఒక్కో ప్రాంతంలో ఒక్కోరోజున చేస్తారు. ముఖ్యంగా గురు, ఆదివారాల్లో ఈ పండగను ఊరంతా అనుకుని చేస్తారు. బోనాలు చేసి డప్పువాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లి ముత్యాలమ్మ, కంఠమహేశ్వర స్వామికి సమర్పిస్తారు. ఆగస్టు 23న పొలాల అమావా శ్రావణ మాసంలో చివరగా వచ్చేది పొలాల అమావాస్య. ఈ పండుగను రెండు రకాలుగా నిర్వహిస్తారు. వ్యవసాయంలో చేదోడుగా ఉన్న ఎడ్లకు పూజలు చేస్తారు. లేని వారు మట్టితో ఎడ్ల ప్రతిములను చేసి ఇళ్లలో పూజలు చేస్తారు. ఇది ఎక్కువగా వాంకిడి, నిర్మల్, చెన్నూరు ప్రాంతాల్లో నిర్వహిస్తారు.

## స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 26*

శ్రావణమాసం మొదటి శనివారం పురస్కరించుని పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి సన్నిధిలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు జగద్గురు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం వ్యవస్థాపకులు పెందోట సోమయ్య గురు స్వామి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలియుగ దైవం వరబ్రహ్మేంద్ర స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు



## హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు



మోటకొండూర్ జూలై 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని మహాత్మా జ్యోతి బాపులే బీసీ గురుకుల పాఠశాల విద్యార్థినిలకు ఎస్సీ బాయ్స్ హాస్టల్ విద్యార్థులకు, చందపల్లి అర్బన్ రెసిడెన్షియల్ విద్యార్థులకు , జిల్లా



కలెక్టర్, డి ఎం హెచ్ ఓ ఆదేశాల మేరకు శనివారం డాక్టర్ విజయ్, డాక్టర్ మోజస్ రాజ్, డాక్టర్ హారిక,జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రామకృష్ణ విద్యార్థిని, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు, శానిటేషన్, కిచెన్ స్టోర్ రూమ్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థుల వసతులను ఆరా తీశారు సీజన్ వ్యాధులను ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ నరసింహ, ఎం.ఎల్.హెచ్.పి పార్వతమ్మ, వైద్య సిబ్బంది యాకయ్య, ఆశా కార్యకర్తలు తదితరులు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

తుర్కపల్లి, జూలై 26 ప్రభాతవార్త



యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై తక్యుద్దీన్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో యువకులకు యాంటీ డ్రగ్స్, సైబర్ క్రైమ్, చైన్స్ స్నాచింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు బాల్యదశ అనేది చాలా కీలకమైన దశ అని, ఈ దశలో ఎలాంటి చెడు అలవాట్లకు గురికాకుండా శ్రద్ధగా చదువుపై ఫోకస్ చేయాలని అన్నారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ వాటిపై విద్యార్థులు చిన్నప్పటి నుండే అవగాహన కలిగించుకొని వాటి బారిన పడకుండా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు రవి నాయక్, శ్రీనివాస్ ,యువకులు పాల్గొన్నారు

## విద్యార్థులకు నోట్ బుక్స్, స్టేషనరీ అందజేత

మోటకొండూర్ ప్రభాతవార్త




మండల పరిధిలోని చాద జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు యెాగక్షేమం వహామ్యహాం చారిటీ ట్రస్ట్ హైదరాబాద్ వారు నోట్ పుస్తకాలు, స్టేషనరీ, శనివారం పాఠశాల గెజిటెడ్ ప్రధానోపా ధ్యాయులు బాలగంగాధర్ రెడ్డి పంపిణీ చేసినట్లు తెలిపారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం ఈ ఓ కేతిరెడ్డి రఘురామ్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోనీ విద్యార్థుల విద్యాభివృద్ధికి ఈ ట్రస్ట్ గత తొమ్మిది సంవత్సరాల నుండి ట్రస్ట్ సభ్యులను అందిస్తున్నట్లు తెలిపారు ట్రస్టు సభ్యులను అభినందించారు అనంతరం విద్యార్థులు చేసిన వివిధ ముత్యాలు చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో . ట్రస్ట్ సభ్యులు సుబ్రమణ్యరాజు, రమేష్ పాఠశాల ఏ ఏ పి సి ఛైర్పర్సన్ నస్రీన్ విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## జాలలో మైసమ్మ ఫౌండేషన్ ఆర్థిక సాయం

రాజపేట, జూలై 26 ప్రభాతవార్త

రాజపేట మండలం జాల గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మొగిలి లక్ష్మి మృ చనిపోగా శనివారం జాల మైసమ్మ ఫౌండేషన్ వెంటనే స్పందించి 8500 రూపాయల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొన్యాల మల్లారెడ్డి, కొన్యాల నరసింహారెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు కొన్యాల పరమేశ్వర్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్, బిఆర్ఎస్ జాల బాల కనకయ్య, ఎర్రోజు బ్రహ్మచారి, బర్మా దేవుని మల్లయ్య, గజం నరసింహులు, మునిగంటి వెంకటేశం, మొగిలి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

రాజాపేట జూలై 26 ప్రభాతవార్త

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని స్థానిక ఎన్నికల మండల కన్వీనర్ కానుకటి శ్రీనివాసరెడ్డి అన్నారు.రాజపేట మండల భారతీయ జనతా పార్టి మండల అధ్యక్షులు మేకల రమేష్ అధ్యక్షతన శనివారం వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ ఫంక్షన్ హాల్లో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. రాబోయే స్థానిక సంస్థల గురించి చెర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎన్నికల మండల కన్వీనర్ కానుగంటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు రాబోయే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజి మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు, జిల్లా నాయకులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ పుట్ట వీరయ్య, ప్రధాన కార్యదర్శిలు ఎర్రగొకుల వినోద్, మెండు భగవాన్ రెడ్డి,ఉపాధ్యక్షులు శాపురం శ్రీశైలం, బోనాల కర్ణాకర్, ముత్యం రాజు, కోయ మధు, సంగెం వేణు, బూర్గు వెంకటేష్,దొంతి బాబు,బూర్గు మధు పాల్గొన్నారు.

## వాసాలమర్రిలో ఘనంగా బోనాల పండుగ

తుర్కపల్లి, జూలై 26 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో శనివారం పెద్దమ్మ తల్లి బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని ముదిరాజ్ కులస్తులు గ్రామ దేవతల పండుగల్లో భాగంగా మొట్టమొదట పెద్దమ్మ తల్లికి బోనాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా గ్రామ మహిళలు పెద్ద ఎత్తున డప్పు, వాయిద్యాలతో అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కలను తీర్చుకున్నారు. ప్రతి ఏటా శ్రావణమాసం లో బోనాల పండుగను నిర్వహిస్తారు. అనంతరం ఆదివారం రోజున గ్రామంలోని అన్ని కులస్తుల వారు పోచమ్మ తల్లికి బోనాలను సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలి



మోటకొండూర్ జూలై 26 ప్రభాతవార్త

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని మండల ఎన్నికల ఇన్చార్జి బంధారపు లింగస్వామి అన్నారు బిజెపి మండల అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జడ్పిటిసి, ఎంపిటిసి, స్థానిక సంస్థల ఎన్నికల కు సంబంధించిన కార్యాచరణ, మార్గదర్శకాలను నిర్వహించారు ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో జడ్పిటిసి ఎంపిటిసి అభ్యర్థులను గుర్తించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్ర మంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్ర శేఖర్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు పిసరి తిరుమల్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు తండ కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్, గాజుల బాలరాజు, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బైరపాక స్వామి, మండల ప్రధాన కార్యదర్శి మల్లా అశోక్, మండల కార్యదర్శి సీసా సత్యనారాయణ, కోశాధికారి సుల్తాన్ మహేందర్, బీసీ మోర్చా మండల అధ్యక్షులు కట్కామోజు మహేష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు బోడ హరికృష్ణ, మండల సీనియర్ నాయకులు పల్ల జితేందర్ రెడ్డి, రేగు మల్లేష్, అలేటి నాగరాజు, బాల్ల నర్సింహా, బూత్ అధ్యక్షులు రేగు ఉపేందర్, రేగు నాగరాజు, జీవికలపల్లి శ్రీను, పైళ్ల వెంకట్ రెడ్డి, గాజుల బంగారి, మల్లం కృష్ణ, సోప్రరి సాయి కుమార్, చిన్నం రమేష్, పూర్మా గణేష్, గావల గణేష్, నుచు క్రాంతి కుమార్, కొత్తపేట స్వామి, చాడ కొండల్ రెడ్డి, రేగు శ్రీశైలం, పిసరి వెంకట్ రెడ్డి,గుత్తా నిశాంత్

## గుట్ట అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ బీర్ల



యాదగిరిగుట్ట, జూలై 26 ప్రభాతవార్త

యాదగిరిగుట్ట మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు ,రాళ్ల జనగాం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. విద్యుత్ ట్రాన్స్ఫారం ప్రారంభించారు.జంగంపల్లి గ్రామంలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన,మల్లాపూర్ గ్రామంలో సిసిరోడ్లు, కమ్యూనిటీల్ హాల్, అంగన్వాడి భవనం, సిసిరోడ్లు,శంకుస్థాపన చేసారు. సైదాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన చేశారు.మాసాయిపేట గ్రామంలో సీసీ రోడ్డు , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ శంకుస్థాపన, గౌరాయిపల్లి గ్రామంలో సీసీ రోడ్డు , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ శంకుస్థాపన చేసారు. యాదగిరిగుట్ట మండలం సాధువెల్లి గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కాచారం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు ప్రజలు ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా గ్రామంలో ప్రజలు బీర్ల ఐలయ్యకు ఘన స్వాగతం పలికి సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు.

## కుర్రారం గ్రామ శాఖ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



రాజాపేట, జూలై 25 ప్రభాతవార్త

రాజాపేట మండలం కుర్రారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా నీల నరసయ్య, ఉపాధ్యక్షులుగా ఎర్రగుంట అనిల్,ప్రధాన కార్యదర్శిగా రాగుల రాజు, కోశాధికారిగా కత్తుల అంజిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా వల్లూరి సంజీవ, రాగుల బాలయ్య, కత్తుల నర్సిరెడ్డి, గంపల ఆంజనేయులు,అనువ నరేష్... 9 మందితో నూతన కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక అయిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కమిటీని మండల పార్టీ ఆమోదించిందని తెలిపారు.

## ఇంటింటి సర్వే నిర్వహించిన చేనేత జౌళి శాఖ అధికారులు



రాజాపేట జూలై 26 ప్రభాతవార్త

రాజాపేట మండలం రేణికుంట గ్రామం లో చేనేత జౌళి శాఖ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టరు శ్రీనివాస రావు, మహబూబ్ నగర్ జిల్లా చేనేత జౌళి శాఖ అభివృద్ధి అధికారి రాజేష్ బాబు బృందం సర్వేలో పాల్గొన్నారు. వర్షంలోనూ కూడా ఇంటింటి సర్వే నిర్వహించారు.ప్రతి ఒక్కరు ప్రతి నెల కచ్చితంగా ప్రీమియం చెల్లించాలని అన్నారు. అలా చెల్లిస్తే నేతన్న భీమ పథకం వర్తిస్తుందని అన్నారు. యజమాని, కార్మికులు ఇద్దరు వినియోగించుకోవాలన్నారు

## లక్ష్మీ కుటుంబానికి సాయం

రాజాపేట,జూలై 26 ప్రభాతవార్త

రాజపేట మండలం జాల గ్రామానికి చెందిన మొగిలి లక్ష్మి మృ ఇటీవల అనారోగ్యం బారిన పాడి మరణించగా శనివారం మేమున్నాం ఫౌండేషన్ తరపున 8000 రూపాయల ఆర్థిక సాయం అందించి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మేమున్నాం ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.